

భక్తులలో భగవంతుని దర్శిస్తూ సేవలందించండి

- మిగతా 12లో..

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

బుధవారం, 25 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 101 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## అమెరికా పర్యటనలో జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ భేటి

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ న్యూయార్క్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోల్డోమిర్ జెలెన్‌స్కీని కలిశారు. ఇరుదేశాధినేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. గత నెల ఆగస్టు 23న ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఈ ఇరు నేతలు మరోసారి భేటీ అయ్యారు. అమెరికాలో న్యూయార్క్‌లో జరుగుతున్న సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ మీటింగ్‌లో పాల్గొనేందుకు అమెరికాకు వెళ్లారు. ఈ సమ్మిట్ సందర్భంగా ఈ నేతలు మరోసారి కలిసే అవకాశం వచ్చింది. కాగా, భారత ప్రధాని మోడీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలు ఇద్దరూ ద్వైపాక్షిక సంబంధాలపై సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఉక్రెయిన్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి కూడా చర్చించుకున్నారు. రష్యా - ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో దౌత్యం, చర్చల ద్వారా శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నట్లు మరోసారి ప్రధాని మోడీ తెలిపారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు భారత్ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మోడీ చెప్పారు. గడిచిన మూడు నెలల్లో మోడీ, జెలెన్‌స్కీ కలుసుకోవడం ఇది మూడవ సారి.



## 'క్లేడ్ 1' మంకీపాక్స్ తొలి కేసు నమోదు

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ప్రాణాంతక మంకీపాక్స్‌కు సంబంధించి భారత్‌లో మరో కేసు నమోదైంది. 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బి' రకంగా దీన్ని గుర్తించారు. కేరళకు చెందిన యువకుడిలో గతవారం ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేరళలోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యుఎఇ నుంచి ఇటీవల వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్లేడ్ 1గా నిర్ధరణ అయ్యింది. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

**కోలుకున్న 'క్లేడ్ 2' బాధితుడు..**

ఈ నెల 9న దేశంలో తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది. విదేశాల నుంచి వచ్చిన ఓ యువకుడి నమూనాలు పరీక్షించగా.. అది పశ్చిమ ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2 రకంగా నిర్ధరించారు. దీని తీవ్రత తక్కువగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. దాదాపు రెండు వారాల పాటు దిల్లీలోని ఎల్ఎన్‌జెపి ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితుడు ఈ నెల 21న డిశ్చార్జి అయినట్లు అధికారులు వెల్లడించారు.



# పౌరసేవలు సులభతరం

- ◆ఆర్‌టిజిఎస్ ద్వారా మెరుగైన సేవలు
- ◆పాలనలో వేగంపై అధికారులతో సిఎం చర్చ

**అమరావతి -సూర్య వాస్తవం**

ప్రజలకు సత్వర సేవలు అందించడానికి ఆర్‌టిజిఎస్ (రియల్ టైమ్ గవర్నన్సె సొసైటీ)ను అన్ని శాఖలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆయన రాష్ట్ర సచివాలయంలోని ఒకటో బ్లాక్‌లో ఉన్న ఆర్‌టిజిఎస్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. సిఎస్, డిజిపి సహా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. పాలనలో వేగం పెంచడం కోసం ఆర్‌టిజిఎస్‌ను ఉపయోగించుకోవడంపై సమీక్షించారు ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అధార్, స్కూల్ అడ్మిషన్ డేటా, రేషన్‌కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమేటిక్‌గా అందేలా విధానాలు రూపొందించాలని సూచించారు. పారిశుధ్యం, ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పంటకాలువల నిర్వహణ, అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలోల రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా ఎలా పనిచేయాలనే అంశంపైనా ప్రణాళిక రూపొందించాలని అన్నారు.. సిసి టివి కెమెరాలు, డ్రోన్లు వంటి వాటి ద్వారా డేటా విశ్లేషణ, ప్రభుత్వ సేవలు అందజేత, రియల్‌టైమ్‌లో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేటప్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్టు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.



### బాలల అశ్లీల చిత్రాలు

## చూడడం నేరమే

- డౌన్‌లోడ్ చేసి నిల్వ చేసినా చర్యలు
- పోక్సో చట్టంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని వాడవద్దని కోర్టులకు ఆదేశం
- ఆర్డినెన్స్ తీసుకురావాలని పార్లమెంటుకు సూచన



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** పోక్సో చట్టం ప్రకారం బాలల పోర్నోగ్రఫీ చిత్రాలు, వీడియోలు చూడడం, వాటిని డౌన్‌లోడ్ చేసి నిల్వ చేసుకోవడం నేరమని సుప్రీంకోర్టు సోమవారం కీలకమైన తీర్పు ఇచ్చింది. బాలల అశ్లీల (పోర్నోగ్రఫీ) చిత్రాలు చూసి, వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నంత మాత్రాన ఆ చర్యలను నేరంగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య బెంచ్ తోసిపుచ్చింది. బాలలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు తీసుకొచ్చిన పోక్సో చట్టంపై సుప్రీంకోర్టు ఈ కీలక తీర్పు వెలువరించింది.

**కేసు పూర్వాపరాలు**

తన మొబైల్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్న 28 సంవత్సరాల ఎస్.హరీష్‌పై నమోదు చేసిన కేసును గతంలో మద్రాస్ హైకోర్టు కొట్టివేస్తూ అతనిపై క్రిమినల్ చర్యలను కూడా రద్దు చేసింది. పిల్లలను శిక్షించడానికి బదులు వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పించేలా సమాజం పరిణితి చెందాలని సూచించింది. మద్రాస్ హైకోర్టు తీర్పును 'జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. హైకోర్టు తీర్పును అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ నిందితుడిపై క్రిమినల్ చర్యలు కొనసాగించాలని ఆదేశించింది. తీర్పు విషయంలో మద్రాస్ హైకోర్టు పొరపాటు చేసిందని, అందుకే దానిని పక్కన పెట్టి ఈ వ్యవహారాన్ని తిరిగి సెషన్స్ కోర్టుకు పంపుతున్నామని తెలిపింది.

**కోర్టు ఏం చెప్పిందంటే..** చిన్న పిల్లలు అశ్లీలతతో

- మిగతా 2లో..

### తిరుమల రక్షణ బాధ్యత

## ప్రభుత్వానిదే

- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**అమరావతి-సూర్య వాస్తవం:** తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని, అవి నిరర్ధక ఆస్తులని, వాటిని గతంలో పాలకమండలి అమ్మే ప్రయత్నం చేసిందని అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక

- మిగతా 2లో..

### వెబ్‌సైట్‌లో

## టెట్ హాల్ టికెట్లు




**అమరావతి-సూర్య వాస్తవం**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-2024 హాల్ టికెట్లు https://aptet.apcfss.in/ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు విజయరామరాజు తెలిపారు. అక్టోబరు 3వ తేదీ నుంచి జరగనున్న ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4,27,300 మంది అభ్యర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. హాల్ టికెట్లలో ఏవైనా తప్పులుంటే అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## జెత్వాని కేసులో కీలక పరిణామం

- ❖ రిమాండ్ రిపోర్ట్‌లో నిందితులుగా ముగ్గురు ఐపిఎస్‌లు
- ❖ కుక్కల విద్యాసాగర్‌కు 4వరకు రిమాండ్



**అమరావతి-సూర్య వాస్తవం:** ముంబయి సినీ నటి కాదంబరి జెత్వానీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, వి శా ల్ గ ు న్ని ల న ు నిందితులుగా పోలీసులు

- మిగతా 2లో..

### తిరుమలలో ప్రమాణం చేయబోయిన

## భూమన పై కేసు నమోదు

**తిరుమల -సూర్య వాస్తవం**

తిరుమలలో ప్రమాణం చేయబోయిన టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు. రాజకీయ ప్రసంగాలు చేయకూడదని నోటీసులు ఇచ్చినా కరుణాకర్ రెడ్డి ఆ నోటీసులను ఉల్లంఘించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుమల లడ్డూ వివాదంలో సిఎం చంద్రబాబు చేసిన

- మిగతా 2లో..



## బాలల అశ్లీల చిత్రాలు
# చూడడం నేరమే

(మొదటిపేజీ తరువాయి)

ముడిపడిన సమాచారాన్ని ఎలక్ట్రానిక్ పరికరంలో డౌన్‌లోడ్ చేసుకుంటే అది పోక్సో చట్టంలోని సెక్షన్ 15 (3) ప్రకారం శిక్షార్హమవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా అశ్లీల చిత్రాలు, వీడియోలను డౌన్‌లోడ్ చేసుకున్న వారు ఆ సమాచారాన్ని తెలియజేయకపోయినా లేదా తొలగించకపోయినా ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు శిక్ష కూడా పడుతుంది. ఆ సమాచారాన్ని ఇతరులకు వ్యాపింపజేస్తే (షేర్ చేస్తే) జరిమానాతో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది. ఒకవేళ ఏదైనా వ్యాపార ఉద్దేశంతో పిల్లల అశ్లీల వీడియోలను డౌన్‌లోడ్ చేసుకొని నిల్వ చేసుకుంటే ఏడు సంవత్సరాల వరకూ జైలు శిక్ష పడుతుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. చేసిన నేరం కంటే దాని వెనుక ఉన్న ఉద్దేశం నేరపూరిత చర్య అవుతుందని జస్టిస్ పార్దివాలా వ్యాఖ్యానించారు.

**ఆ పదాన్ని ఉపయోగించొద్దు**

'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదం స్థానంలో 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ అండ్ అబ్యూజ్ మెటీరియల్' (సిఎస్ఇఎఎం) అనే పదాన్ని ఉపయోగించాలని, ఇందు కోసం ఆర్డినెన్స్ తీసుకురావాలని పార్లమెంటుకు సుప్రీంకోర్టు సూచించింది. ఇకపై ఇచ్చే తీర్పులు, ఆదేశాలలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదాన్ని ఉపయోగించవద్దని దేశంలోని అన్ని న్యాయస్థానాలకూ ఆదేశాలు జారీ చేసింది. బెంచ్ తరపున జస్టిస్ పార్దివాలా తీర్పును చదివారు. అందులో కొన్ని ఆదేశాలు, కొన్ని సూచనలు ఉన్నాయి. కేసులో వాదనలు విన్న సుప్రీంకోర్టు ఏప్రిల్ 19వ తేదీన తీర్పును రిజర్వ్ చేసి, ఇప్పుడు వెలువరించింది.

## వెబ్‌సైట్‌లో
# టెట్ హాల్ టికెట్లు

(మొదటిపేజీ తరువాయి)

సమర్పించి పరీక్ష కేంద్రం వద్ద నామినల్ రోల్స్‌లో సరిచేయించుకోవచ్చునని తెలిపారు. అక్టోబరు 11, 12 తేదీల్లో మినహా అక్టోబరు 3 నుంచి 21 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే డైరెక్టరేట్ కమిషనరు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చునని పేర్కొన్నారు. 9398810958, 6281704160, 8121947387, 8125046997, 7995789286, 9398822554, 7995649286, 9963069286, 9398822618 నెంబర్ల ద్వారా సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

# జెత్వాని కేసులో కీలక పరిణామం

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఈ కేసులో కీలక నిందితుడు ఎ1 కుక్కల విద్యాసాగర్‌ను సోమవారం తెల్లవారుజామున పోలీసులు మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఎ1గా కుక్కల విద్యాసాగర్‌తో పాటు సీనియర్ ఐపిఎస్ అధికారులు పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నీలతో పాటు నాటి విజయవాడ సౌత్ ఎసిపి హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణలతో పాటు ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాదిని, మరో డాక్యుమెంట్ రైటర్‌ను కూడా నిందితులుగా పేర్కొన్నారు. ఈ కేసులో విజయవాడ ఫోర్త్ అడిషనల్ జ్యూడిషియల్ కోర్టు విద్యాసాగర్‌ను 14 రోజుల పాటు (అక్టోబర్ 4వరకు) రిమాండ్‌కు పంపింది. విద్యాసాగర్‌ను పూర్తి స్థాయిలో విచారిస్తే మరింత సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం వుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు కుక్కల విద్యాసాగర్‌ను విచారణ నిమిత్తం కస్టడీకి కోరనున్నట్లు తెలిసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద నమోదు అయిన ఈ కేసులో ముగ్గురు సీనియర్ ఐపిఎస్‌లకు ఇబ్బందులు తప్పక పోవచ్చని చర్చ నడుస్తోంది. ఇప్పటికే రిలీఫ్ కోసం కాంతిరాణా టాటా రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా మంగళవారం వరకు కాంతిరాణా టాటాపై చర్యలు తీసుకోవద్దని కోర్టు తాత్కాలిక రిలీఫ్ ఇచ్చింది. కాంతిరాణా టాటా ముందస్తు బెయిల్ పై హైకోర్టు మంగళవారం తీర్పును వెలువరించనుంది. ఈ కేసులో వున్న తీవ్రత దృష్ట్యా ముగ్గురు ఐపిఎస్ అధికారులను త్వరలో అరెస్ట్ చేసే అవకాశం ఉందని సమాచారం.

## తిరుమలలో ప్రమాణం చేయబోయిన
# భూమన పై కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపణలు నిజం కాదని భూమన తెలిపారు. తన హయాంలో ఎలాంటి కల్తీ జరగలేదని ప్రమాణం చేసేందుకు తిరుమల వెళ్లిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో అఖిలాండం దగ్గర భూమన ప్రమాణం చేయబోయిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# తిరుమల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన విడుదల చేశారు. గత పాలకమండళ్లు టిటిడి ఆస్తుల విషయంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సిఎం చంద్రబాబును కోరనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం టిటిడి ఆస్తులకు, ఆభరణాలకు రక్షణ కల్పించిందా? లేదా? అనే కోణంలో విచారణ అవసరమని పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలోని పాలకమండలి స్వామివారి ఆస్తును పరిరక్షించడం కన్నా వాటిని అమ్మేయడానికి ఎందుకు ఉత్సాహపడింది? వారిని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనే విషయాలను బయటకు తీస్తామని అన్నారు. వైసిపి హయాంలో నియమించిన పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని, ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్క గట్టారని అన్నారు. నిరర్థక ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించిందన్నారు. గుంటూరులో ఓ భవనం, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం అంబర్‌పేటకలాన్ ప్రాంతంలో స్థలం, మల్కాజ్‌గిరి ప్రాంతంలో అపార్ట్‌మెంట్ ప్లాట్, నాందేడ్, బెంగళూరులోని కొన్ని ఆస్తులు అమ్మకానికి సిద్ధం చేసిందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చిన ఆదాయం ఎటు వెళ్లిందోననే అనుమానాలు వ్యక్తం చేశారు. ట్రస్టు ద్వారా రూ.10,500 ఇచ్చిన భక్తునికి బిల్లు మాత్రం రూ.500 ఇచ్చారన్నారు. ట్రస్టు ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రిని కోరామన్నారు.

# 'టెట్' అభ్యర్థుల్లో కొత్త టెన్షన్

## - ఒకే రోజు రెండు పరీక్షలు




**విశాఖపట్టణం-సూర్య వాస్తవం:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష అక్టోబరు 3 నుంచి నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను విద్యాశాఖ సెప్టెంబరు 22న విడుదల చేసింది. అయితే కొందరికి ఒకేరోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు కేటాయించారు. హాల్‌టికెట్లనూ వేర్వేరుగా విడుదల చేశారు. దీంతో ఆ అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. రెండు పరీక్షలూ ఒకేసారి రాయడం సాధ్యం కాదుకాబట్టి ఏదో ఒక పరీక్ష వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

? పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, చొదిమెళ్ల గ్రామానికి చెందిన సంధ్యాభవానీకి అక్టోబరు 6న ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు పేపర్-1బి తెలుగు (1 నుంచి 5 వరకు స్పెషల్ స్కూల్స్) పరీక్షకు సమయాన్ని పేర్కొంటూ ఏలూరు సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలను పరీక్షా కేంద్రంగా కేటాయించారు. అదేరోజు, అదే సమయానికి పేపర్-1ఎ (ఒకటి నుంచి 5 వరకు రెగ్యులర్ స్కూల్స్) పరీక్షకు సమయాన్ని పేర్కొంటూ విజయవాడలోని కానూరులోని కేంద్రాన్ని కేటాయించారు. ఇటా ఒకే సమయంలో రెండుచోట్ల టెట్ పరీక్షకు హాల్‌టికెట్లను విద్యాశాఖ విడుదల చేసింది.

? మరోవైపు ముదునూరుపాడుకు చెందిన పి.జయలక్ష్మి ఎస్‌జీటీ, స్కూలు అసిస్టెంట్ పరీక్షలు రాయాల్సి ఉంది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్‌జీటీ పరీక్షకు ఉదయం ఏలూరులోని ఒక పరీక్షా కేంద్రాన్ని, స్కూలు అసిస్టెంట్ పరీక్షకు మధ్యాహ్నం కాకినాడలోని మరో కేంద్రాన్ని కేటాయించారు. ఏలూరు నుంచి కాకినాడ వెళ్లేందుకు కనీసం 3 గంటల సమయం పడుతుంది. రెండు పరీక్షల మధ్య కేవలం 2.30 గంటల సమయం మాత్రమే ఉండటంతో.. ఒక పరీక్ష రాయడం మానుకోవాల్సి వస్తుందని ఆమె వాపోతున్నారు.

**పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న డీఈఓ..**

ఒక అభ్యర్థికి ఒకేరోజు 2 వేర్వేరు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు కేటాయించడం అరుదుగా జరుగుతుంటుందని డీఈఓ అబ్రహం వివరణ ఇచ్చారు. ఇలాంటి అభ్యర్థులు హాల్‌టికెట్లతో తమ వద్దకు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

**అక్టోబరు 3 నుంచి 21 వరకు టెట్ పరీక్షలు..**

ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. అక్టోబరు 3 నుంచి 21 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయారోజుల్లో ప్రతిరోజూ రెండు సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. అయితే పరీక్షకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీలు మాత్రం పరీక్ష నిర్వహించిన మరుసటి రోజు నుంచి అంటే.. అక్టోబర్ 4 నుంచి విడుదల చేస్తారు. అక్టోబర్ 5 నుంచి కీపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఇక అక్టోబర్ 27న ఫైనల్ ఆన్సర్ 'కీ' విడుదల చేసి, నవంబర్ 2న ఫలితాలను ప్రకటించనున్నారు. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.

**మాక్ టెస్టులు అందుబాటులో..**

అభ్యర్థుల సౌలభ్యం కోసం సెప్టెంబర్ 19 నుంచి మాక్ టెస్టులను విద్యాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈ ప్రాక్టీస్ టెస్టుల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఆన్‌లైన్ మాక్ టెస్టు పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాయడానికి అధికారులు ఏర్పాట్లుచేశారు. మొత్తం 13 మాక్ టెస్టులను కేటగిరీలవారీగా అందుబాటులో ఉంచారు. ఇందులో పేపర్-2ఎ (మ్యాథ్స్), పేపర్-2ఎ (సోషల్), పేపర్-2ఎ (లాంగ్వేజెస్), పేపర్-2బి, పేపర్-1బి, పేపర్-1ఎ ఎస్జీటీ నమూనా పరీక్షలు ఉన్నాయి.

## కర్నూలులో
# హైకోర్టు బెంచ్ బ్యాక్ స్టెప్



**కర్నూలు-సూర్య వాస్తవం:** కర్నూలులో హైకోర్టు పెడతామని దాన్నే న్యాయ రాజధానిగా పిలుస్తామని ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ ప్రకటించారు. ఐదేళ్లలో కనీసం హైకోర్టు బెంచ్ కోసం కూడా సిఫారసు చేయలేదు. పైగా సుప్రీంకోర్టులో కర్నూలులో హైకోర్టు అనే విధానాన్ని విరమించు కున్నామని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మాత్రం కర్నూలు న్యాయవాదుల డిమాండ్ ను తీర్చాలని అనుకుంటోంది. అందుకే కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేయాలని సిఫారసు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారు. అమరావతికి అసెంబ్లీలో ఏకగ్రీవం తీర్మానం చేసిన తర్వాత.. అక్కడ జరుగుతున్న పనులకు సంబంధించి జరిగిన ప్రచారంతో.. ఇతర ప్రాంతాల్లో వ్యతిరేకత వచ్చింది. అది టీడీపీ ఓటమికి కారణం అయింది. వైసీపీ ఈ రాజకీయాన్ని అర్థం చేసుకుని మూడు రాజధానుల విధానాన్ని గెలిచిన తర్వాత తెరపైకి తెచ్చింది. అందులో భాగంగా కర్నూలులో న్యాయరాజధానిని ప్రతిపాదించింది. అక్కడి జగన్నాథ గట్టులో హైకోర్టును నిర్మిస్తామని అప్పటి కర్నూలు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రకటించారు. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. గత ఎన్నికల్లో వైసీపీ వాదనను ఎవరూ నమ్మలేదు. అన్ని సీట్లలో ఓడించారు. అయితే అక్కడి ప్రజల్లో ఉన్న కోరికను మాత్రం.. నెరవేర్చాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. హైకోర్టు బెంచ్ అనేది పూర్తిగా సుప్రీంకోర్టుకు సంబంధించిన అంశం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు మాత్రమే పెట్టగలదు. కానీ ప్రత్యేక బెంచ్ అవసరం ఉందని గట్టిగా సిఫారసు చేస్తే మాత్రం అనుమతి లభించవచ్చు. చంద్రబాబునాయుడు ఈ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసి. తదుపరి కార్యాచరణను న్యాయశాఖకు అందించారు. రాజకీయంగా చంద్రబాబు ఈ సారి ఎలాంటి అపోహలకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలను కుంటున్నారు. భారతీయ జనతాపార్టీ, జనసేన కూడా కర్నూలులో హైకోర్టు బెంచ్ కు ఆమోదం తెలిపారు. అందరి సహకారంతో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. గట్టి ప్రయత్నాలు చేస్తే రెండేళ్లలోపే కర్నూలులో హైకోర్టు బెంచ్ రావచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో అమరావతిపై ఎక్కువ దృష్టి పెట్టారు. అలాగని ఇతర ప్రాంతాలపై నిర్లక్ష్యం చేయలేదని.. అభివృద్ధి వికేంద్రీకరణ చేశామని.. పరిశ్రమల్ని రాయలసీమకు ఎక్కువగా వచ్చేలా చేశామని టీడీపీ నేతలు చెబుతూ ఉంటారు. రాజధాని అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషన్ లా స్కూల్ ఏర్పాటును ముందుకు తీసుకువెళ్లాలని సీఎం సూచించారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ ఇనిస్టిట్యూట్ ను అమరావతిలో ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామని...ఆ మేరకు చెల్లించేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం అధికారలకు సూచించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపైనా కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాసిక్యూషన్ విభాగంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు నమోదైన కేసులు, రుజువైన నేరాల అంశంలో శిక్షపడే శాతం పెరగాలని...దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసే పద్ధతులను అవలంభించాలని సీఎం సూచించారు.

తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అనే నమ్మకం కలిగేలా ప్రాసిక్యూషన్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో లిటిగేషన్లు పెట్టాలే కానీ...అనవసర వివాదాలు తెచ్చేలా లిటిగేషన్ ప్రభుత్వం నుంచి ఉండకూడదని సీఎం వ్యాఖ్యానించారు. న్యాయ శాఖపై మరింత సమగ్రంగా సమీక్ష చేయాల్సి ఉందన్న ముఖ్యమంత్రి... మరిన్ని వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు. కానీ ప్రజల్లో ఆ వాదన ఎక్కువగా నిలబడలేదని ఫలితాలు నిరూపించాయి. ఈ సారి అలాంటి కమ్యూనికేషన్ గ్యాప్‌కు చాయిస్ ఇవ్వకుండా చేయాలని అనుకుంటున్నారు. ప్రజల్లో ఎక్కువగా ఉన్న ప్రాంతీయ డిమాండ్ లను నెరవేర్చాలనుకుంటున్నారు. అందుకే హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# భారత్‌కు దూరమేనా..!

అనుర కుమార దిసనాయకే... వామపక్ష భావాలున్న ఒక నాయకుడు శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికవడం ఇదే తొలిసారి. అనుర కుమార దిసనాయకే, జనతా విముక్తి పెరమునె (జేవీపీ) పార్టీకి చెందినవారు. లోతైన వామపక్ష భావజాలం కలిగిన పార్టీగా జేవీపీ పేరుగాంచింది.ఎక్కువగా మధ్యేవాద, మితవాద నాయకులే పాలిస్తున్న శ్రీలంకను ఇప్పుడు ఒక వామపక్ష నాయకుడు పాలించనుండటం అక్కడి రాజకీయల్లో వచ్చిన చెప్పుకోదగిన మార్పు. జేవీపీకి ఉన్న భారత వ్యతిరేక వైఖరి.. వామపక్ష ధోరణి కారణంగా దిసనాయకే ప్రభుత్వం ఇప్పుడు శ్రీలంకను చైనాకు చేరువ చేసి, భారత్‌కు దూరం చేస్తుందా? అనేది చాలామందికి కలుగుతున్న ప్రశ్న. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 38 మంది అభ్యర్థులు పోటీ చేశారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి శ్రీలంక చరిత్రలో తొలిసారి ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి వచ్చింది.దిసనాయకే, పొరుగు దేశాలైన చైనా, భారత్‌లతో ఎలా వ్యవహరిస్తారనేది కీలకంగా మారనుంది. జనతా విముక్తి పెరమునెకి భారతదేశంపై అనుకూల దృక్పథం లేదు. లంక అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి అనుర కుమార దిసనాయకే అందరి దృష్టినీ ఆకర్షించారు.

గత ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లకే పరిమితమైన ఈయన, ఈసారి ఏకంగా అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు. అనుర కుమార దిసనాయకే 1968 నవంబర్ 24న అనురాధపురం జిల్లాలోని తంబుతెగామ ప్రాంతంలో జన్మించారు. తంబుతెగామ కామినీ మహా విద్యాలయం, తంబుతెగామ సెంట్రల్ కాలేజీలో చదువుకున్నారు. ఆ తర్వాత పెరదేనియా యూనివర్సిటీలో చేరారు. అనుర కుమారకు చదువుకునే రోజుల నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేది.ఈయన 19 ఏళ్ల వయసులో, శ్రీలంకలోని వామపక్ష పార్టీ జనతా విముక్తి పెరమునె(జేవీపీ)లో చేరారు. అనంతరం పెరదేనియా యూనివర్సిటీ నుంచి బయటికొచ్చేసి, కెళని యూనివర్సిటీలో చేరారు. జేవీపీ ఈయన్ను సోషలిస్ట్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ఆర్గనైజర్‌గా నియమించింది. ఆ పార్టీ సెంట్రల్ వర్కింగ్ కమిటీలోనూ చోటు కల్పించింది.2000లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు.ముఖ్యంగా 1980లలో, శ్రీలంక వ్యవహారాల్లో భారతదేశ ప్రమేయాన్ని ఆ పార్టీ తీవ్రంగా విమర్శించింది. శ్రీలంక అంతర్యుద్ధం సమయంలో తమిళ వేర్పాటువాద ఉద్యమాలకు మద్దతు ఇవ్వడంలో భారత్ పాత్ర వారికి నచ్చలేదు. శ్రీలంక విషయంలో భారత్ ఆధిపత్య వైఖరిని ప్రదర్శించిందని జేవీపీ ఆరోపించింది. వామపక్ష ధోరణి కారణంగా దిసనాయకే సహజంగా భారత్ కంటే చైనా వైపు ఎక్కువ మొగ్గు చూపుతారనేది సాధారణ భావన.శ్రీలంక పట్ల భారత్ అనుసరిస్తున్న విధానాన్ని కూడా జనతా విముక్తి పెరమునె చాలా కాలం విమర్శించింది.శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరి దశలో సెప్టెంబర్ 16న జరిగిన రాజకీయ చర్చా కార్యక్రమంలో భారత్‌పై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఒకవేళ తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే శ్రీలంకలో అదానీ గ్రూపు పెట్టుబడులున్న పవన విద్యుత్ ప్రాజెక్టును రద్దు చేస్తానని ఆయన అన్నారు.శ్రీలంక సార్వభౌమత్వానికి ఈ ప్రాజెక్ట్ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు.ఈ పరిణామాలన్నీ అనుర కుమార దిసనాయకేపై భారత్‌కు వ్యతిరేకి అనే ముద్ర వేశాయి.భారత్‌పై జేవీపీకి వ్యతిరేక వైఖరి ఉన్నప్పటికీ, ‘దిసనాయకే’ను భారత విధానకర్తలు దూరం పెట్టలేదు.భారత్ కొంతకాలం నుంచి దిసనాయకేతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ ఏడాది ఆరంభంలో ఆయనను భారత్‌కు ఆహ్వానించింది. భారత్‌లోని కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. శ్రీలంక కొత్త అధ్యక్షుడితో సంబంధాలు కొనసాగించడానికి భారత్ ఆసక్తితో ఉందని దీన్నిబట్టి అర్థం అవుతోంది. తమ పొరుగు దేశాల్లో జరిగే పరిణామాల గురించి భారత్ ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది” అని ప్రొఫెసర్ జేవియర్ అన్నారు.భారత ప్రభుత్వం ఫిబ్రవరిలో దిసనాయకేను దిల్లీకి ఆహ్వానించింది. ఆయన అప్పుడు పంజాబ్‌లో కూడా పర్యటించారు. చాలామంది ప్రముఖ నేతలను కలిశారు. భారత్ పట్ల జేవీపీకి ఉన్న చారిత్రక వైఖరి గురించి వారికి స్పష్టంగా తెలుసు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల విషయంలో భారత్ మొదటి నుంచి అప్రమత్తంగానే ఉంది.అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నప్పుడు శ్రీలంకలోని భారత రాయబారి సంతోష్ ఝా మాట్లాడుతూ.. “మేం ఏ అభ్యర్థికీ మద్దతు ఇవ్వడం లేదు. ఎవరు గెలిచినా కొత్త అధ్యక్షుడితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం” అని అన్నారు.దిసనాయకేను సంతోష్ ఝా వ్యక్తిగతంగా కలవడం అనేది శ్రీలంక కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయాలనే భారత ప్రభుత్వ ఉద్దేశాన్ని చాటుతోంది.

ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దిసనాయకేకు శుభాకాంక్షలు తెలిపారు. దిసనాయకే, భారత్‌ల మధ్య కీలక వివాదాంశం శ్రీలంకలోని అదానీ పవన విద్యుత్ ప్రాజెక్ట్. 2023 ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టును ఆమోదించారు. తన ఎన్నికల ప్రచార సభల్లో దిసనాయకే ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు.శ్రీలంక సార్వభౌమత్వానికి ఈ ప్రాజెక్ట్ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఈ ప్రాజెక్టులో 442 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 3,700 కోట్లు) పెట్టుబడి పెడుతోంది. మన్నార్, పూనగారిలో విండ్ ఫార్మ్‌ను అభివృద్ధి చేస్తోంది. పర్యావరణం, విద్యుత్ అధిక ధరల కారణంగా అనేక వర్గాల నుంచి ఈ ప్రాజెక్టుపై వ్యతిరేకత వ్యక్తమవుతోందిఇప్పుడు దిసనాయకే కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకించడంతో భారత వ్యతిరేక వైఖరిని అనుసరించే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. ‘అదానీ ప్రాజెక్టు విషయానికొస్తే అదొక వివాదాస్పద అంశం. జేవీపీ మాత్రమే కాకుండా పర్యావరణ బృందాలు, ఇతర రాజకీయ పార్టీలు కూడా దీనిపై ఆందోళనల వ్యక్తంచేశాయి. కాబట్టి ఈ విషయంలో దిసనాయకే వ్యతిరేకతను మొత్తంగా భారత వ్యతిరేక వైఖరిగా చూడకూడదు. మోదీ, అదానీలు ఈ ప్రాజెక్టును పునఃపరిశీలించాలి” అని కొలంబో యూనివర్సిటీ ఎమెరిటస్ ప్రొఫెసర్ జయదేవ ఉయాంగోడ అన్నారు.ఈఅంశంపై జాఫ్నా యూనివర్సిటీకి చెందిన అహిలాన్ కదిర్‌గామర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దిసనాయకే విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేసే మరో కీలక అంశం శ్రీలంక ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభం.పెరుగుతున్న ద్రవ్యోల్బణం, విదేశీ నిల్వలు అడుగంటడం, అంతర్జాతీయ రుణదాతల వద్ద భారీగా తీసుకున్న అప్పుల కారణంగా శ్రీలంకకు ఇప్పుడు వీలైనంత సహాయం అవసరం.

# ఇక ఆపరేషన్ బుడమేరు

**విజయవాడ-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరును ప్రారంభించనుంది. త్వరలోనే ఆక్రమణలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఇటీవల వరదల కారణంగా బుడమేరు పొంగి అనేక మంది నిరాశ్రయులయ్యారు. వేల సంఖ్యలో ఇళ్లు మునిగిపోయాయి. లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. ఈ వరద ఉధృతికి బుడమేరు ఆక్రమణలే కారణమని భావించి ప్రభుత్వం బుడమేరులో ఉన్న ఆక్రమణలను తొలగించాలని నిర్ణయించింది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. వారికి నెలకు పదివేలు మొత్తం 270 ఎకరాల్లో... బుడమేరు ప్రాంతంలో మొత్తం 270 ఎకరాల్లో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. విజయవాడలో ఆపరేషన్ బుడమేరును చేపట్టేందుకు అధికారులు ముమ్మరంగా అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిసకతై ఆక్రమణల వివరాలను అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. ఎ.కొండూరు నుంచి విజయవాడ వరకు మొత్తం నలభై గ్రామాల పరిధిలో 2,700 ఎకరాల్లో బుడమేరు ప్రవహిస్తోంది. ఇందులో 270 ఎకరాల మేర ఆక్రమణలకు గురైనట్లు కలెక్టర్ సృజన తెలిపారు. ఇందులో మూడు వేల పక్కా ఇళ్లు, 80 నిర్మాణాలను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఆపరేషన్ చేపడతామని కలెక్టర్ మీడియాకు తెలిపారు.విజయవాడ నగరంలోని 32 డివిజన్లను ముంచెత్తిన బుడమేరును రివర్ కన్సర్వేటివ్ యాక్టు పరిధిలోకి తీసుకొచ్చే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ చట్ట నిబంధనల ప్రకారం నదీ గర్భంలో ఏ రకమైన కట్టడాలకూ, సాగు చేసుకోవడానికీ అనుమతి ఉండదు. దీని పరిధిలో చేపలు పట్టుకునేందుకు మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే బుడమేరులో అక్రమణల తొలగింపునకు, భవిష్యత్తులో ఆక్రమణలను నివారించేందుకు ఈ చట్టం ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం దృష్టికి జలవనరుల శాఖ తీసుకెళ్లింది. జలవనరుల శాఖలో పెద్ద వాగుగా మాత్రమే గుర్తించబడిన బుడమేరును రివర్



కన్సర్వేటివ్ యాక్టు పరిధిలోకి తీసుకురావడం కుదరదు. ఈ నేపథ్యంలో కృష్ణా నదికి ఉప నదిగా చూపడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై ఆ శాఖ సర్వే నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా బుడమేరు పరీవాహక ప్రాంతం నుంచి ఏటా వస్తున్న నీటి ప్రవాహంలో కృష్ణా నదికి ఎంత మళ్లించబడుతోందనే అంశంపై అధికారులు సర్వే నిర్వహించారు. దీనిపై నివేదిక సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుడమేరుతోపాటు ఉభయగోదావరి జిల్లాల్లోని రామిలేరు, ఎర్ర కాలువ, తమ్మిలేరు, గుండేరు, కొల్లేరు సరస్సు ప్రత్యేక చట్ట పరిధిలో ఉన్నాయి. ఆక్రమణల తొలగింపు, నియంత్రణలో కొల్లేరు సరస్సు కాంటూరు పరిధిలో ఉన్నాయి. రివర్ కన్సర్వేటివ్ యాక్టుతోనే ఎక్కువగా నియంత్రణ చేయవచ్చని జలవనరుల శాఖాధికారులు చెబుతున్నారు.బుడమేరు ఆక్రమణలు తొలగించి నగరాన్ని వరదలు ముంచెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై జలవనరుల శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్, సర్వే, రెవెన్యూ విభాగాలు సర్వే పూర్తి చేశాయి. విజయవాడ నగర పరిధిలో 8.9 కిలోమీటర్ల మేర బుడమేరు ప్రవహిస్తోంది. దీని వెడల్పు అత్యల్పంగా 90 మీటర్లు, అత్యధికంగా 180 మీటర్లు ఉండాలి. దీని పరిధిలోని మొత్తం 202 ఎకరాల విస్తీర్ణంలో 70 ఎకరాలు అక్రమణలకు గురయ్యాయి. దీనిలో సుమారు మూడు వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. దీనికి అదనంగా మధ్యకట్టపై మరికొన్ని నిర్మాణాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణల తొలగింపునకు తీసుకొచ్చిన హైడ్రా తరహాలో బుడమేరు ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించింది. అయితే, వేలాది కుటుంబాలను తొలగించే క్రమంలో తలెత్తే సమస్యలు తలనొప్పిగా మారతాయని భావించి ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారిస్తోంది. విజయవాడ నగరంలో ఇళ్ల మధ్య నుంచి బుడమేరు ప్రవహిస్తోంది.

దీన్ని మళ్లించడానికి తాజాగా గొల్లపూడి ఎత్తిపోతల పథకం కాల్వ, జక్కంపూడిలోని పాముల కాల్వను 30 తూముల వరకు పొడిగించే ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుకు తీసుకొస్తోంది. కృష్ణా జిల్లాలో పెనమలూరు, కంకిపాడు, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, పెదపారుపూడి, నందివాడ మండలాల మీదుగా బుడమేరు ప్రవహించి ఏలూరు జిల్లా కైకలూరులో కొల్లేరు సరస్సులో కలుస్తుంది. అది పొంగిన సమయంలో ఆయా మండలాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. పొలాలు, ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. ముంపు నివారణ చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కట్టలు పటిష్టం చేయడం, ఛానలైజేషన్ చేయడం వంటి వాటిపై నివేదికలు రూపొందిస్తోంది. కొల్లేరు సరస్సును కూడా ఉప్పుటేరు వరకు ఛానలైజేషన్ చేసి అక్కడ రెగ్యులేటర్ నిర్మించి సముద్రంలో కలపాలనే ప్రతిపాదనలు ఎన్నో ఏళ్లుగా ఉన్నాయి. దీనిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

## లడ్డూ వివాదం

# నెయ్యి సరఫరా సంస్థకు షోకాజ్ నోటీసులు

**తిరుమల-సూర్య వాస్తవం:** తిరుపతి లడ్డూ కల్తీ ఆరోపణల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి నాసిరకం నెయ్యిని సరఫరా చేసిన తమిళనాడుకు చెందిన ఓ సంస్థకు ఎఫ్ఎస్ఎస్ఏఐ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాండర్డ్స్ అండ్ ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్, 2011 నిబంధనలను ఉల్లంఘించినందుకు ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రల్ లైసెన్స్ ఎందుకు సస్పెండ్ చేయకూడదని ఫుడ్ రెగ్యులేటర్ ఆ నోటీసులో ప్రశ్నించింది. నాలుగేళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరా చేస్తున్న వారిలో దిండిగల్ లోని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఒకటని మంగళగిరి (ఆంధ్రప్రదేశ్) లోని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ నుంచి తమకు సమాచారం అందిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. టీటీడీకి సరఫరా చేసిన శాంపిళ్లను పరీక్షల నిమిత్తం గుజరాత్ రాష్ట్రం ఆనంద్‌లోని ఎన్డీడీబీ ల్యాబ్‌కు పంపింది.”మీ సంస్థ ఓ/బ ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్ఎస్ఎస్ఏఐ సెంట్రల్ లైసెన్స్ నంబర్ 10014042001610) ప్రమాణాలను అందు కోవడంలో విఫలమైంది. మీ సంస్థను టీటీడీ ఈవో బ్లాక్ లిస్టులో పెట్టారు..’ అని నోటీసులో పేర్కొన్నారు.” మీ సంస్థ తయారు చేసిన “నెయ్యి” ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వల్ల, మీరు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006, నియమనిబంధనలను ఉల్లంఘించారు.” అని పేర్కొన్నారు.”ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్ స్టాండర్డ్స్ అండ్ ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్, 2011 యొక్క పైన పేర్కొన్న నిబంధనలను ఉల్లంఘించి నందుకు మీ సెంట్రల్ లైసెన్స్ ఎందుకు సస్పెండ్ చేయకూడదో కారణం చూపాలని మిమ్మల్ని ఆదేశిస్తున్నాం” అని నోటీసులో పేర్కొన్నారు.సెప్టెంబర్ 23లోగా సమాధానం



ఇవ్వాలని, లేనిపక్షంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006, రెగ్యులేషన్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరుపతి లడ్డూలో నాసిరకం పదార్థాలు, జంతు కొవ్వును ఉపయోగించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 18న ఆరోపించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమిస్తున్నట్టు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ వివాదం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో హిందూ దేవాలయాల పవిత్రతను, వాటి ‘ప్రసాదాలను’ పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని వివిధ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## తిరుపతి లడ్డూ వివాదంపై సుప్రీంలో పిటిషన్లు

**- అంత ప్రతికూలత ఎందుకు?**

**- సిట్టింగ్ జడ్జి, లేక రిటైర్డు జడ్జితో స్వతంత్ర విచారణకు డిమాండ్**

**న్యూఢిల్లీ--సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) భక్తులకు ఇచ్చిన శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగిస్తున్నారన్న ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితోనూ లేక రిటైర్డు జడ్జితోనూ స్వతంత్ర విచారణకు కోరుతూ సుప్రీంకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. కల్తీ నెయ్యి ఆరోపణలపై నిజాలు నిగ్గుతేల్చాలని టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, బిజెపి నేత, కేంద్ర మాజీ మంత్రి



సుబ్రమణ్య స్వామి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిఎం చంద్రబాబు చేసిన నిరాధారమైన ఆరోపణపై విచారణకు ఆదేశించాలని సుబ్రహ్మణ్య స్వామి కోరారు. సుదర్శన్ న్యూస్ టివి ఎడిటర్ సురేష్ ఖండేరావ్ చవాంకే దాఖలు చేసిన పిటిషన్‌లో సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి లేదా రిటైర్డు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీతో విచారణ జరిపించాలని పేర్కొన్నారు. హిందూ సేన అధ్యక్షులు సుర్జిత్ సింగ్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌లో సిట్‌తో విచారణ జరిపించాలని కోరారు. లడ్డూ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సిజెఐ చంద్రచూడ్‌కు న్యాయవాది సత్యసింగ్ లేఖ రాశారు.




## శ్రీ బాలాజీ జూనియర్, డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలు

**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** శ్రీ బాలాజీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ. వీరభద్రప్ప మాట్లాడుతూ...మనం జరుపుకుంటున్నటువంటి జాతీయ సేవా పథకం సందర్భంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే పసుపును యాంటీబయాటిక్ గా గడపలకి అందరూ రాయడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానం గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని విద్యార్థులకు తెలియజేశారు. లెక్చరర్ శ్వేత మరియు ప్రియాంక మాట్లాడుతూ పల్లె పరిసరాలను మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అంటూ విద్యార్థులకు తెలియజేశారు. మన ఇంటి చుట్టూ ఉన్న వాతావరణం మరియు మన కళాశాల వాతా వరణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే విషయాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కడు పరిశుభ్రతను పాటించాలి. శుభ్రత-పరిశుభ్రత ను కలిగి ఉండడం వలన ఆరోగ్యాన్ని మనం కాపాడు కోగలం అంటూ విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్పివో ప్రియాంక సుప్రియ, శ్వేత, హరికృష్ణ, రాజు ఇతర అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో క్రికెట్ బెట్టింగ్

**- రూ. 8.60 లక్షలు, 19 సెల్‌ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం -19 మంది అరెస్ట్**





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** దిలీప్ ట్రోఫీ సమయంలో భారీ స్థాయిలో క్రికెట్ బెట్టింగ్ జరిగినట్లు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. అంతరాష్ట్ర బెట్టింగ్ ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు. ఈ కేసు వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, మొత్తం 19 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు.వారి వద్ద నుంచి రూ. 8.60 లక్షలు, 19 సెల్‌ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారని వివరించారు.అరెస్ట్ అయిన వారిలో 12 మంది కర్ణాటకకు చెందినవారు, 7 మంది హర్యానాకు చెందినవారని తెలిపారు.ఈ ముఠా సభ్యులు దేశంలో ఎక్కడ క్రికెట్ మ్యాచ్ జరిగినా లైవ్ మ్యాచ్లు చూస్తూ బెట్టింగ్ నిర్వహిస్తారని, మైదానంలో క్రికెట్ చూస్తూ మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతి ఓవర్, బాల్కు బెట్టింగ్ పెడతారని తెలిపారు. దులీప్ క్రికెట్ మ్యాచ్ నేపథ్యంలో అనంతపురం పోలీసులు తొలిరోజు నుంచే స్టేడియంపై నిఘా పెట్టారు. యాప్లో క్రికెట్ బెట్టింగ్ చేస్తుండగా ఈ ముఠాను పోలీసులు పట్టుకున్నారు.

## పాతూరు వాసులకు శాశ్వత పరిష్కారం చూపండి

**- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి**

**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసి, నిర్వహించే గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన ఫిర్యాదులపై తొందరగా పరిష్కార మార్గాలు చూపే విధంగా చొరవ తీసుకున్నరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి.. వందల సంవత్సరాలుగా స్థిర నివాసాలు ఏర్పరచుకున్నా... దినదిన గండంగా గడుపుతున్న అనంతపురం పాతూరు వాసులకు శాశ్వత పరిష్కారాలు చూపించాలని దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ తో సమీక్ష నిర్వహించి 400 పైగా కుటుంబాలకుశాశ్వత స్థిర నివాస పరిష్కారం చూపాలని కోరారు.....వివరాల్లోకి వెళితే... అనంతపురం నగరంలోని పాత ఊరు చెన్నకేశవ స్వామి ఆలయ భూముల్లో సర్వే నంబర్ 230 అంబారపు వీధిలో 82 ప్లాట్లలోని కుటుంబాలు, సర్వేనెంబర్ 2097-6 నీరు గంటి వీధిలో 44 ప్లాట్లలోని కుటుంబాలు, సర్వేనెంబర్ 2081- 9 నీరు గంటి వీధి లోని 52 ప్లాట్లలోని కుటుంబాలు, తారకరామా నగర్ లో సర్వేనెంబర్178-2, 152 ప్లాట్లలో దాదాపు 400 కుటుంబాలకు పైగా వందల సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకుని జీవిస్తున్న ప్రజలకు గతంలో ఎన్నడూ లేనంతగా ఇటీవల దేవాదాయ అధికారుల ఒత్తిడి ఎక్కువ అవడంతో దాదాపు 50 కుటుంబాలకు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ పెద్దలు నిర్వహించే ఫిర్యాదుల విభాగానికి వచ్చారు. ఫిర్యాదులను స్వీకరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి దేవాలయ కమిషనర్ వద్దకు వారిని తీసుకెళ్లారు.. వారి బాధలు విన్న కమిషనర్ సత్యనారాయణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, శేఖర్ నాయుడు, అంబారి వీధికి చెందిన విజయ్ కుమార్, బోయమంజు, రాంబాబు, వడ్డే మురళి తదితరులు పాల్గొన్నారు.



# రథానికి అగ్ని ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ

**- ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఎస్పీతో కలిసి పరిశీలించిన కలెక్టర్**

**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** హనకనహాల్ గ్రామంలో రథానికి అగ్ని ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు మంగళవారం కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఉన్న రాముడు మరియు హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్నటువంటి రథానికి అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఉన్న రాముడు మరియు హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్నటువంటి రథానికి అగ్ని ప్రమాదం జరగడం అది కూడా ఎవరో ఒకరు కావాలని మధ్య రాత్రిలో నిప్పు పెట్టారని సమాచారం రావడంతో మొత్తం రెవెన్యూ మరియు పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ఎండోమెంట్ అధికారి కూడా సమాచారం తెలుసుకొని ఘటనా స్థలానికి రావడం జరిగిందన్నారు. అర్ధరాత్రి 12:35 నుంచి 12:45 గంటల మధ్య ప్రమాదం



జరిగితే చుట్టుపక్కల వాళ్లు గుర్తించి పక్క వాళ్ళని పిలిపించి వెంటనే ఆర్పడం జరిగిందన్నారు. రథానికి ముందు భాగం కాలిందన్నారు. ఎండోమెంట్ పరిధిలో ఒక ఆలయం ఉంటే, మరొక ఆలయం ప్రైవేట్ మేనేజ్మెంట్ పరిధిలో ఉందన్నారు. మండల ఇన్చార్జి, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వచ్చి పోలీస్ వారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని, ఈ విషయమై పోలీసు వారు వెంటనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా ఉంది, చరిత్ర పరిస్థితి ఎలా ఉంది అనేది పరిశీలిస్తే ప్రాథమికంగా ఎలాంటిది కనిపించలేదని, అరుదైన సంఘటన జరిగిందని తెలిపారు. మంగళవారం ఉదయం దర్యాప్తు మొదలైందని, ఎప్పటికప్పుడు పరిస్థితిని ఎస్పీ గారితో కలిసి మాట్లాడడం జరుగుతున్నదని గ్రామస్థాయి మండల స్థాయి నుండి రిపోర్టులు తీసుకోవడం జరుగుతున్నదని, పూర్తి వివరాలు స్టేట్మెంట్స్ ఇస్తారు, సందేహాలు ఉన్న వాటిని తీసుకుని క్షుణ్ణంగా విచారణ చేయించడం జరుగుతుందన్నారు. గ్రామంలో తప్పుగా ప్రవర్తించే వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక ఆల యాల వద్ద జనసందడి ఉండే ప్రదేశాలలో, దేవాలయాల ముఖ్యమైన, ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో దేవాలయాలకు సంబంధించి మూడు సర్కిల్స్‌లోనే ఏర్పాటు చేసి దేవాల యాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. దేవాలయాల వద్ద అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవో సుస్మిత, డి.ఎస్.పి, తహసిల్దార్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.



# కంది, వేరుశనగ పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**- వ్యవసాయ శాస్త్రవేత్త శశికళ**

**నార్పల - సూర్య వాస్తవం:**
కంది, వేరుశనగ పంట సాగు చేసిన రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రెడ్డిపల్లి కృషీ విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త శశికళ రైతులకు సూచించారు.మంగళవారం నడిమి దొడ్డి ,నాయనపల్లి గ్రామాలలో "పొలం పిలుస్తుంది "కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు మీద రైతులకు అవగాహన నిర్వహించారు. పంటల మీద వచ్చు వ్యాధుల నివారణ, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం పద్ధతులు, సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కార్యక్రమం స్థానిక వ్యవసాయాధికారి చన్నా వీరా స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడిమి దొడ్డి గ్రామంలో వేరుశనగ ,కంది పంట ఎక్కువగా సాగు చేశారన్నారు. వేరుశనగ పంటలో వేరు పురుగు, పొగాకు లద్ద పురుగు , శనగపచ్చ పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు. పొగాకు లద్దె పురుగు ,శనగ పచ్చ పురుగు నివారణ కొరకు 1.5 గ్రాముల థయోడికార్బ్ మందులు లీటర్ నీటికి కలిపి పిచికారి చేస్తే పొగాకు లద్దేపురుగు, శనగపప్పు పురుగుల ఉధృతిని అరికట్టవచ్చునన్నారు. అలాగే కొన్ని వేరుశనగ పొలాలలో ఆకుమచ్చ తెగులు



గుర్తించా మన్నారు. ఈ ఆకుమచ్చ తెగులు నివారణకు 2.5 ఎం.ఎల్ హెక్సా కొనజోల్ మందులు లీటరు నీటికి కలిపి పిచికారి చేయా లన్నారు. కంది పంట ప్రస్తుతం మొగ్గ దశలో ఉందన్నారు.ఈ దశలో 5 ఎం.ఎల్ వేపనూనె లీటర్ నీటికి కలిపి కంది పంటకు పిచికారి చేస్తే శనగపచ్చ పురుగు తొలి దశ అయిన గ్రుడ్డు దశను నాశనం చేయవచ్చునన్నారు. కంది పూత దశలో ఉంటే 2.5 ఎం.ఎల్ క్లోరోపైరీఫాస్ మందులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేరుశనగ పంట పొలంలో కిసాన్ డ్రోన్ యంత్రము రైతులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ప్రత్యక్ష పద్ధతి వల్ల వాటిని వినియోగించుకునే విధానం చూపెట్టారు. పశువైద్యాధికారి గోవిందరాజు మాట్లాడుతూ గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు, బ్రూసెల్లా రోగ నివారణ టీకాలు అలాగే పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలు ఎలా దరఖాస్తు చేయాలో తెలిపారు. ఏపీఎంఐపీ శాఖ ఆధ్వర్యంలో రైతులకు కావలసిన డ్రిప్పు, స్ప్రింక్లర్ల యూనిట్లను మంజూరు కొరకై సంబంధిత రైతు సేవ కేంద్రాలలో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి నాయన పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లేశ్వరి, కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్త శశికళ, మండల వ్యవసాయ అధికారి చన్న వీర స్వామి, మండల పశు వైద్య అధికారి గోవిందరాజులు, ఏపీఎంఐపీ సంబంధించిన మైక్రో ఇంజనీరింగ్ శివ శంకర్ రెడ్డి, రైతు సేవ కేంద్రము గ్రామ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# జాతీయ సేవాపథక దినోత్సవం

**రాయదుర్గం - సూర్య వాస్తవం:**
రాయదుర్గం స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కాల్వ శ్రీని వాసులు, ఎన్సిసి క్యాడేట్లు గౌరవ అతిథి ఆహ్వాన డ్రిల్ విన్యాసాలతో సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కార్య క్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా" ఆర్ రఘురామమూర్తి ప్రసంగిస్తూ, ఎన్ .ఎస్.ఎస్ వాలంటీర్లు కళాశాలలోనూ దత్తత గ్రామాల్లోను, పట్టణంలోను వివిధ సేవా కార్యక్రమాల్లో చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతున్నదని కొత్తగా వచ్చిన ఎన్సిసి జట్టు ,ఎన్ ఎస్ ఎస్ మూడు జట్లు ఈ నాలుగు జట్లు కళాశాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని దీనికి ఎంతో గర్వపడుతున్నా మన్నారు. ముఖ్య అతిథి ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో స్ఫూర్తి వంతమైన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ఒకటని సామాజిక భావన మొలకెత్తే కార్యక్రమిదనీ మీ గ్రామం మీ బంధువులు మీకు తెలిసిన గ్రామాల్లో సామాజిక అలవాట్లు మనషుల నడవడిక కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం తెలుస్తుందని మంచి సమాజ నిర్మాణంలో మేము కూడా భాగస్వాములు




కావాలనే భావన కలుగుతుందని, ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో మీకు టీం వర్క్ ఎలా పని చేస్తుందో తెలుస్తుందనీ, గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలు ఉంటారని వారికి పరిశుభ్రత గురించి చైతన్యవంతం చేసే అవకాశం మీదనీ, పనిచేసేది ఒక ఎత్త యితే స్నేహపూర్వకంగా ప్రధానంగా సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందని. అందరూ కలిస్తే ఏదైనా సాధించవచ్చుననే భావన కలుగుతుందని తెలియ జేశారు. గ్రామాలు ప్లాస్టిక్ మయమవుతున్న సందర్భంలో అమ్మలాంటి గోవుకు కూడా ప్లాస్టిక్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్లాస్టిక్ రహిత గ్రామాలు తయారుచేసే జాతీయ పథకంలో మీరంతా భాగస్వాములు అయినందుకు ప్రత్యేకించి అమ్మాయిల టీం కూడా ఉన్నందుకు రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను గర్వ పడుతున్నానన్నారు. సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావంతో పనిచేసే మీరు మీ జీవితాల్లో మంచిగా రాణించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం కళాశాల ఎన్ఎస్ఎస్ ద్వారా జాతీయ స్థాయికి వాలంటీర్లను పంపిన విశేషాలను, దత్తత గ్రామాల్లో వాలంటీర్లు చేసిన సేవలను గూర్చి కరతాళలధ్వనుల అభినందనల మధ్య సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు ఎన్సిసి సి.టి.ఓ కిరణ్ నక్కల, ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి కోదండరాములు దొడ్డ నాగప్ప డి నారాయణ అధ్యా పకులు డా" లక్ష్మీనారాయణ, బాబు గురుమూర్తి, విజయకుమార్, బాల నరసింహులు ,పరిషా, పాలరాజు, వెంకటేష్, గోవర్ధన్ ప్రశాంత, షరీఫ్, చంద్రశేఖర్ నాగమణి, లలిత కు మారి, వనిత తదితరులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి పోటీలకు పామిడి పాఠశాల విద్యార్థుల ఎంపిక

**పామిడి -సూర్య వాస్తవం :** పామిడి మండలంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాల విద్యార్థులు,రాష్ట్ర స్థాయికి ఎంపికైన పామిడి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చదువుకాదు ఆటలలో కూడా ముందుండాలని పిల్లలని ప్రోత్సహించడంతో, స్కూల్ విద్యార్థులు ,జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ లో ప్రతిభ కనబరిచి ఈ నెల 21 నుండి 22 వరకు విజయవాడ లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 68 వ అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ అండర్ 19 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్సలో పాల్గొని గర్ల్స్ జట్టు 4వ స్థానంలో నిలిచింది, అనంతపురము జట్టులో 8 మంది పామిడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం తో ప్రిన్సిపాల్ వై అరుణ, పి డి నరేష్, తోటి ఉపాధ్యాయులు విద్యర్థులు,అభినందనలు తెలియజేశారు.

## మధురాయల్ తండ్రి ఉమాపతికి మాజీ ఎమ్మెల్యే నివాళి



**పామిడి -సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బికె మధురాయల్ నాన్న ఉమాపతి మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ వారి, నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళు లర్పించి, ఆయన ఆకాల మరణం పార్టీకి తీరనిలోటు అనీ కొనియాడారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాని తెలియజేస్తు, కుటుంబ సభ్యులును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ కార్యకర్తలు అనిల్ గౌడ్, కేశప్ప, శివప్ప, పామిడి ఖలీల్, టీడీపీ శ్రేణులు తదితరులు నివాళులర్పించారు.

## రాములోరి రథానికి నిప్పు

### - కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఘటన - సిఎం సీరియస్

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో రామాలయం రథానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. గమనించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు. అప్పటికే రాములోరి రథం సగానికిపైగా కాలిపోయింది. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న కల్యాణ దుర్గం డీఎస్పీ రవిబాబు ఘటన స్థలంకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.



నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే, రథం కాలిపోయిన ప్రాంతంలో దుండగులకు సంబంధించిన విలువైన సమాచారాన్ని పోలీసులు సేకరించినట్లు తెలుస్తోంది. ఘటన స్థలంలో లభ్యమైన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నేరస్తులను పట్టుకొనేందుకు పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.హనకనహల్ లో అర్ధరాత్రి ఆలయ రథం దగ్దం ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయినట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## పామిడి ఆరోగ్య కేంద్రానికి ఫ్యాన్ వితరణ

**పామిడి -సూర్య వాస్తవం:**పామిడి పట్టణ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నాకు మంగళవారం పామిడి 7 వార్డ్ మాజీ కౌన్సిలర్ వై,యు రామాంజనేయులు ఆధ్వర్యంలో పామిడి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంనకు హాస్పిటల్ సిబ్బంది, ఇంచార్జ్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి కు అందజేయడం జరిగింది. తమ వంతు సహాయంగా పామిడి గ్రామ నివాసైన తాపీ మేస్త్రి, అయినటువంటి యుగంధర్ హాస్పిటల్ సిబ్బందికి ఫ్యాన్ సహాయం చేయడం జరిగింది. ఎందుకు వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,కార్యకర్తలు, వై, యు రామాంజనేయులు, జింకల రామకృష్ణ,మస్తాన్, యుగంధర్ శివారెడ్డి, నందకిషోర్ పాల్గొన్నారు.



# డిజిటల్ విధానంలో రికార్డులు నమోదు చేయండి

### - నార్పల ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన సహాయ కలెక్టర్ వినూత్న

**నార్పల- సూర్య వాస్తవం:**మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన విషయాలకు సంబంధించి డిజిటల్ విధానంలో నమోదు చేయాలని ట్రైనీ కలెక్టర్ (సహాయ కలెక్టర్) వినూత్న మండల అధికారులకు సూచించారు. మండలకేంద్రమైన నార్పలలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం జిల్లాసహాయ (అసిస్టెంట్)కలెక్టర్ వినూత్న సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దివాకర్, తహసీల్దార్ అరుణ కుమారి ఈవోఆర్డి శైలజ రాణి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ ఏపీఓతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలు చర్చించారు. పరిపాలన సంబంధమైన పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. మండల సర్వసభ్య సమావేశం ఎన్ని రోజులకు ఒకసారి నిర్వహిస్తారు.ఎవరెవరు పాల్గొంటారు. ఏ అంశాలు చర్చిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇంతవరకు ఉపాధి హామీ పనులు ఎన్ని రోజులు జరిగాయి, ప్రస్తుతం ఉపాధి హామీలు మండలంలో ఏ



పనులు జరుగుతున్నాయి. నీటి సంరక్షణ కొరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. మండలంలో ఎంతమంది జాబ్ కార్డు కలిగిన కూలీలు ఉన్నారు తదితర అంశాలను ఏపీఓ ఎర్రమ్మను అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం గురించి ఆరా తీశారు.కొన్ని రికార్డులు సంపూర్తిగా ఉన్న వాటిగురించి ఆరాతీశారు.వాటికి సంబందించిన సమాచారం స్థానిక అధికారులు స్పందించి చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.మరొక సారి మండల పర్యవేక్షణకు వస్తమన్నారు.ఇక్కడనుంచి గార్లదిన్నెకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉమాదేవి, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ నర్సింహులు, ఏపీఓ ఎర్రమ్మ, సీనియర్ అసిస్టెంట్ నూర్ మహమ్మద్, జూనియర్ అసిస్టెంట్ నరేంద్ర, టైపిస్ట్ ఆనంద్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు తరలింపునకు ఉద్యమించిన సేవకులకు ధన్యవాదాలు

**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలో ని అహ్మద్ నగర్ పరిగి రోడ్డు నివాసాల కు అనుకొన్నియున్న మున్సిపల్ డంపింగ్ యార్డు దుర్వాసన పొగకుళ్ళి పోయిన వేల టన్ను ల చెత్త తరలింపు కు దాదాపు సంవత్సరాల నుండి సామాజిక సేవకులు ఉద్యమ కారులు మున్సిపల్ డంపింప్ యార్డు తరలింపు కు ఉద్యమిస్తున్నారు డంపింగ్ యార్డుకు ఆనుకొని ఉన్న సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నఫీసా సుల్తానా అధికారులకు సామాజిక సేవకులకు ఉద్యమకారులకు విజ్ఞప్తులు చేస్తూ ఉద్యమిస్తోంది కొద్ది నెలల క్రితం న్యాయవాది సామాజిక సేవకురాలు నవేరా రహ్మాన్ హిందూపురం న్యాయస్థానం ను ఆశ్రయించింది వెంటనే అధికారుల్లో కదలిక వచ్చి డంపింగ్ యార్డు చెత్త ను తరలించే యంత్రాలు యుద్ధ ప్రతిపాదిక చర్యపై పనులు మొదలయ్యాయి దాదాపు వంద రోజుల్లో పూర్తిగా డంపింగ్ యార్డు చెత్త నుతొలగిస్తామనిస్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అధికారులు తెలిపారు ఈ చెత్త తొలగింపుకు న్యాయస్థానం ద్వారా ప్రయత్నించిన న్యాయవాది సామాజిక సేవకురాలు నవేరా రహ్మాన్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నఫీసా సుల్తానా ను పుర ప్రముఖులు , అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ దక్షిణ భారత హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మైనార్టీ నాయకులు భేజా రియాజ్ ప్రశంసించారు.





## ఆత్మహత్యకు యత్నించిన రైతు మృతి

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** తన భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తూ సోమవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్లో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు.తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఈ రైతు మంగళవారం ఉదయం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు సూర్యనారాయణకు బుదేడు వద్ద 1. 54 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి తనకు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని పలుమార్లు రైతు మండల, జిల్లా రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. ఇదే సమస్యపై సోమవారం నాడు కలెక్టరేట్లో కలెక్టరుకు విజ్ఞప్తి ఇచ్చేందుకు రైతు సూర్యనారాయణ అనంతపురం కలెక్టరేట్ వద్దకు వచ్చాడు. అక్కడ కూడా తనకు న్యాయం జరగదన్న మనస్థాపనతో కలెక్టర్ కార్యాలయంలోనే ఆయన పురుగుల మందు తాగాడు. వెంటనే అక్కడున్నవారు స్పందించి అతన్ని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం రైతు మరణించాడు



## ఉరుసు మహోత్సవానికి ఆహ్వానం

**పామిడి - సూర్య వాస్తవం:** హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా మదని (ర.అ) వారి ఉరుసు గత 78 సంవత్సరాల నుండి సామిడి గ్రామంలో ఉరుసు జరుగుతున్నది. హిందూ, ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో వాటి నుండి నేటి వరకు తమ కోరికలు నెరవేరుటకు పూజలు జరుపుచుండుట 1 అందరికీ తెలిసిన విషయమే. ఈ మహనీయుని ఉరుసు వేడుకలు ఈ క్రింది తేదీలలో మహా వైభవంగా జరుపుటకు పెద్దలు నిర్ణయించారు. గంధం (సందల్) 25-9-2024 రాత్రి 9-00 ని॥ఎలకు 26-9-2024 సుగరల్ సహజ్ బాద్ ఫాతిహా కోష్ ఫాతిహా కార్యక్రమం 27/9/24 శుక్రవారం అన్నదానం కార్యక్రమం రాత్రి 9 గ " ఈ కార్యక్రమానికి హిందూ ముస్లింలంతా ఆహ్వానితులేనని దర్గా మసీద్ వారు ఆహ్వానించారు.



## నేడు నార్పలలో విజన్ 2047పై గ్రామసభ

### - మేజర్ పంచాయితీ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి అశ్వర్థమ నాయుడు

**నార్పల - సూర్య వాస్తవం:** మేజర్ గ్రామ పంచాయతీ నార్పల పరిధిలో ఉన్న సచి వాలయాలు, 1,2,3,4, సిబ్బంది బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు విజన్, 2047 కార్యక్రమంపై గ్రామసభ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సుప్రియ అధ్యక్షతన నిర్వహిస్తారని గ్రేడు1 పంచాయితీ కార్యదర్శి అశ్వర్థ మనాయుడు తెలిపారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి రామ సుబ్బారెడ్డి , మండల అభివృద్ధి అధికారి దివాకర్, పిఆర్ గ్రామీణ విస్తరణ అధికారి పివి శైలజ రాణి అదేవిధంగా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు, బిజెపి నాయకులు హాజరవుతారన్నారు. అదేవిధంగా అంగన్వాడి సిబ్బంది ఐకెపి సిబ్బంది ఆశా వర్కర్లు, జాతీయ గ్రామీణ ఉపాధి మేట్లు హాజరు కావాలని మేజర్ గ్రామ పంచాయతి కార్యదర్శి తెలిపారు.



## ఆక్రమణలో ఉన్న గుడి స్థలాన్ని కాపాడండి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** రూరల్ మండలం రాజీవ్ కాలనీ సమీపంలో కాసినాయన, బోయకొండ గంగమ్మ, శ్రీమన్నారయణ స్వామి, ఉభయాంజనేయస్వామి, రామ్మాలయం, సాయిబాబ దేవాలయాల స్థలాలను కొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించారని కాపాడాలని ధర్మకర్తలు కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ధర్మకర్తలు నాగేంద్ర ఆచారి, కె. లక్ష్మినారాయణ, హెచ్ ఓబిలేసు, చెన్నంపల్లి ఓబిలేసు, కె. ఆదినారాయణ, విశ్వనాథ్ గౌడ్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత 15 సంవత్సరాలుగా దేవాలయాలు నిర్మించుకుని సేవలు చేసుకుంటున్నామని తెలిపారు. గతంలో కొంత కాలం అన్న ధాన కార్యక్రమం కూడా నిర్వహించామన్నారు. ఇటీవల కొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించారని వాపోయారు. భూ కబ్జాదారులను రక్షించారలని కోరారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు కూడా చేశామన్నారు. అధికారులు దేవాలయ స్థలాన్ని కాపాడాలని కోరారు.




## వేముల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**పులివెందుల -సూర్య వాస్తవం:** వేముల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు. నల్లచెరువు పల్లి లో మంగళవారం ఏర్పాటు చేసిన " ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పథకాలను అమలు చేస్తూ ప్రజల అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఎన్నికల హామీల భాగంగా మెగా డీఎస్సీతో పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా పింఛన్లను ఒకేసారి ఒక వెయ్యి రూపాయలు పెంచి రూ.4000 లకు ఇవ్వడం జరిగిందన్నారు. పేదల కోసం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ను పునర్ ప్రారంభించడం జరిగిందన్నారు. వందరోజుల పాలనలో సీఎంతో పాటు నాయకులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నల్లచెరువు పల్లి లో ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి చేసి అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో, వేముల మండలం టీడీపి అధ్యక్షులు బ్రహ్మయ్య, చాగలేరు భాస్కర్, టిడిపి నాయకులు రాజా ,ప్రజలు పాల్గొన్నారు.

## టన్ను చీనికాయలు రూ.26,600



**పులివెందుల -సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని చీని కాయల మార్కెట్ యార్డులో మంగళవారం ఉదయం చీని కాయలు టన్ను 26,600 వేల రూపాయలు పలికాయి. వివిధ ప్రాంతాల నుంచి చీనీ కాయలను రైతులు పులివెందుల మార్కెట్ యార్డుకు తరలించగా మార్కెట్ యార్డ్ అధికారుల పర్యవేక్షణలో చీనీ కాయలను వ్యాపారులు వేలం వేశారు. ఈ వేలం పాటలో చీని కాయలు అత్యధిక ధర 26వేల600 రూపాయలు కాక మధ్యస్థంగా 17వేల రూపాయలు అతి తక్కువగా 11 800 టన్ను ధర పలికాయి.

## ప్రజా సంక్షేమమే సిఎం చంద్రబాబు ధ్యేయం



**నందలూరు-సూర్య వాస్తవం:** నాగిరెడ్డిపల్లెలో సచివాలయం 2లో సర్పంచులసంఘం అధ్యక్షుడు జంబు సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఈ దినం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం చేయడం జరిగినది. ఆయన మాట్లాడుతూ.... జరిగిన వంద రోజులలో కూటమి ప్రభుత్వం చేసిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ సూపర్ సిక్స్‌లో మెగాడీఎస్ సి,అన్నా క్యాంటీన్, ఐదు రూపాయలకు భోజనం, పెన్షన్ పెంపు రూ.4000, దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్, త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా జరుగుతుందని ఆయన కూటమి ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన ప్రజలకు అన్ని అందుతున్నాయా లేదా అని ప్రజల నుండి తెలుసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమంలోనే నిమగ్నమై ప్రజల కోసము అతను ఈ వయసులో కూడా అహర్నిశలు ప్రజల కోసమే పనిచేయుచున్నాడని సచివాలము నందు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి సభ్యులైన మైనార్టీ నాయకుడు అమీర్ బీసీ నాయకుడు వెంకటయ్య, చామంతి పెంచలయ్య, శివ, మట్టి బాబు, జనసేన నాయకులు, సచివాలయం సిబ్బంది సెక్రటరీ శ్రీనివాసులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్మీ అన్నదానం...



**కడప -సూర్య వాస్తవం :** కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు దేవి రెడ్డి ఆదిత్య ఆధ్వర్యంలో, రవి గ్రూప్ థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బార్మి కార్యక్రమంలో పాల్గొన్న కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్.బి. అంజద్ భాషా,యువ నాయకులు ఉమైర్. ఈ కార్యక్రమంలో షాహి దర్బార్ హెూటల్ అధినేత షేక్ మొహమ్మద్ ఆజం, కార్పొరేటర్లు ఐస్ క్రీమ్ రవి, షఫీ, రామ్ లక్ష్మణ్ రెడ్డి, మల్లికార్జున, పాకా సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు సుభాన్ భాష, ఇలియాస్, జయచంద్ర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బాబు. తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### - ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవికళ్యాణ్




**మైదుకూరు - సూర్య వాస్తవం:** మన దేశాన్ని మనమే కాపాడుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవికళ్యాణ్ అన్నారు. మైదుకూరులోని వనిపెంట రోడ్‌లో ఉన్నటువంటి శ్రీబాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ స్వచ్ఛత హై సేవా పక్షోత్సవాలు "స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత" అను కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు స్వచ్ఛ సేవ ప్రతి విద్యార్థి మరియు అధ్యాపకుడు స్వచ్ఛతపై సేవా కార్యక్రమం శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు పర్యావరణ పరిశుభ్రత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఆటపాటలతో పాటు సమాజసేవ ఎంతో ముఖ్యమని మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాముఖ్యత కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వాటి ఆశయాలు ముందుకు తెస్తూ ఉన్నందున ప్రతి సంవత్సరం 15 రోజులపాటు సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 తేదీ వరకు జరిగే స్వచ్ఛత హై సేవా కార్యక్రమాలు వివిధ రూపాలలో నిర్వహిస్తున్నారు. ప్రతి పౌరుడు, తమ వంతు బాధ్యతగా తమ పరిసర ప్రాంతాలను స్వచ్ఛంగా ఉంచుటకు ప్రతి సంవత్సరానికి 100 గంటలు అంటే ప్రతి వారం రెండు గంటలు స్వచ్ఛత కోసం స్వచ్ఛందంగా పని చేస్తాను అని, పరిశుభ్రంగా కనిపించే దేశాలు అలా ఉండటానికి కారణం పౌరులు చెత్త వేయరు లేదా వదిలివేయనివ్వరు అని నేను నమ్ముతున్నాను ఈ నమ్మకంతో నా కళాశాలను, గ్రామాన్ని పట్టణాన్ని, దేశాన్ని స్వచ్ఛతగా ఉంచడానికి నాతోపాటు, మరో వంద మంది వ్యక్తులను ప్రోత్సహిస్తానని ప్రతిజ్ఞ చేశారు. నిరంతరం కళాశాల కేంద్రంగా పకృతి పర్యావరణాన్ని పరిరక్షించడానికి పల్లె పల్లెలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరుగుతుందని విద్యార్థుల నుండి ఈ పనితీరు సాధన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోనే దేశ మార్పుకు దేశ సేవకు యువతరం సిద్ధపడుతుందని భావితరాలకు యువతరాన్ని ముందుకు తీసుకు పోవడంలో ఎన్ఎస్ఎస్ అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయని వీటి ద్వారా విద్యార్థులకు అనేక సర్టిఫికెట్ తో పాటు అవార్డులతో పాటు సంస్కృతి కార్యచలపై ఆటపాటలతో విద్యార్థులను దేశభక్తి వైపు మళ్ళించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో యువత అటు ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ ద్వారా మంచి నడవడికడితో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించు కుంటారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రెడ్డి రవికళ్యాణ్ తెలిపారు.




# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై రాజీపడొద్దు

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**అన్నమయ్య - సూర్య వాస్తవం:** కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల సమస్యలను సొంత పిల్లల సమస్యల లాగా భావించి పరిష్కరించాలని, కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ఎలాంటి రాజీపడరాదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్ నందు అన్నమయ్య జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డితో కలిసి కేజీబీవీ పాఠశాలల ప్రధానో పాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రామాపురం మండల కేజీబీవీ ప్రధానో పాధ్యాయురాలు పుష్పలత జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలపై వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 22 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, 2023-24 సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 86శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇదే సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 64శాతం ఉత్తీర్ణులయ్యారని, రెండవ సంవత్సరం 72% ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న భోజనం, పాఠశాలల్లోని మరుగుదొడ్లు, ఏర్పాటు చేసిన సీసీటీవీలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్కు వివరి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ .... మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు మినహా బయట వారు ఎవ్వరిని పాఠశాలలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. బయటి వారిని ఎవరినైనా అనుమతిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రత, రక్షిత మంచినీరు, మంచి భోజన వసతి, పిల్లలు నిద్ర పోవడానికి తగిన వసతులు, వంటి కనీస మౌలిక సదుపాయాలపై ఎలాంటి రాజీ పడరాదని, ఏదైనా సమస్యలు ఉంటే పాఠశాలలకు ఇచ్చిన బడ్జెట్లో వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






## బాలికల కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపతి బాలకృష్ణ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి యువత దేశం పట్ల సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ఉద్దేశం నాట్ మీ బట్ యు సమాజ సేవలో ప్రతి యువత బాధ్యతతో మెలగాలని అన్నారు. అలాగే కళాశాల పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్పరెడ్డి మాట్లా డుతూ ఎన్ఎస్ఎస్ మొట్టమొదట మన దేశంలో 1969 అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి సందర్భంగా ఏర్పడిందన్నారు. ఇందులో మొట్టమొదటిగా 40వేల మంది విద్యార్థులు చేరారని,దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఎన్ఎస్ఎస్‌ను ఏర్పాటు చేశారన్నారు. నేటి యువత దేశానికి భవిత అని,అణుశక్తి కంటే యువశక్తి శక్తివంతమైనదని యువత తలుచుకుంటే ఏమైనా చేయగలరని,నేడు యువత పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించి ముందుకు నడవాలని,దేశ పర్యావరణ రక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని తెలియజేశారు. సీనియర్ ఆధ్యాపకురాలు శివపార్వతి దేవి మాట్లాడుతూ విద్యార్థులు సేవా నిరతి కలిగి ఉండాలని క్రమశిక్షణతో మెలగాలని, ఈ ఎన్ఎస్-ఎస్ వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ పూర్తిగా మెరుగవుతుందని ఆమె తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ఎస్-ఎస్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు శ్రీనివాసులు,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు విద్యార్థులు అంకితం కావాలి

### - బి.టి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి

**మదనపల్లె క్రైమ్ - సూర్యవాస్తవం :** మదనపల్లె బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు సామాజిక సేవా నిరతిని పెంపొందించుకోవాల్సిన అవసరం చాలా ఉందని, అందుకు తగిన ప్రాతిపదికను జాతీయ సేవా పథకం అందిస్తుందన్నారు.

విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో వాలంటీర్లుగా చేరి ఎన్ఎస్ఎస్ చేపట్టే క్యాంపులో పాల్గొనడం ద్వారా వాళ్లకి సామాజిక సమస్యలు తెలిసి వస్తాయని, వాటిని ఎలా పరిష్కరించాలో కూడా అవగాహనకు వస్తుందని ఆమె పేర్కొన్నారు. అధ్యాపక సంఘం,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి మాట్లాడుతూ త్వరలో బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయబోయే రక్తదాన శిబిరంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శైలజా సి.ఎస్,తెలుగు అధ్యాపకులు డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ జి.చిన్నారెడ్డి ఇంకా పెద్దఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్

**చిత్తూరు– సూర్య వాస్తవం:** యువతకు ఉద్యోగ కల్పనకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని డి ఆర్ డి ఏ మీటింగ్ హాల్ నందు డి ఆర్ డి ఏ ఆధ్వర్యం లో నిర్వహించిన జాబ్ మేళా కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన లో భాగంగా సీడాప్ %-% డి ఆర్ డి ఏ ద్వారా సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాలో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ గ్రూప్, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ జి ఎస్ హెల్త్ సర్వీసెస్, ఖజానా జువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్రియా టెక్నాలజీస్ సంస్థలు పాల్గొన్నాయని అన్నారు. యువత ప్రభుత్వ, బ్యాంకింగ్, ప్రైవేట్ ఉద్యోగాలు లాంటివి సాధించే వరకు నిరంతరం ప్రయత్నిస్తుండాలని



అన్నారు. భవిష్యత్తులో జాబ్ మేళా ద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న ఉద్యోగమైనా నిజాయతీతో పని చేయాలని, చేస్తున్న పనిలో నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాకు 190 మంది అభ్యర్థులు హాజరు కాగా 88 మంది ఉద్యోగాలు పొందారని, ఇందులో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు 7 మంది, ముత్తూట్ గ్రూప్‌కు 20 మంది, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు 24 మంది, ఏ జి ఎస్ హెల్త్ సర్వీసెస్ కు 8 మంది, ఖజానా జువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు 15 మంది, క్రియా టెక్నాలజీస్‌కు 14 మంది ఎంపిక కాబడ్డా రన్నారు. ఎంపిక కాబడ్డ వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామకపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి జే డి ఎం సరితా రెడ్డి, వివిధ ప్రైవేట్ సంస్థల హెచ్ ఆర్‌లు, సీడాప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- దొంగిలించబడిన ఆభరణాల విలువ సుమారు రూ. 8,00,000
- 130 గ్రాముల బంగారు స్వాధీనం

**చిత్తూరు– సూర్య వాస్తవం:**
ఇటీవల చిత్తూరు పట్టణంలో, చిత్తూరు 1 టౌన్ ,చిత్తూర్ 2 టౌన్ పరిదిలో గల 05 వేరు వేరు ప్రదేశాలలో తాళం వేసివున్న ఇంటి తలుపులు పగలగొట్టి బంగారు నగలు దొంగలించిన సంఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడినది.సదరు దొంగతనం కేసులను చిత్తూర్ జిల్లా ఎస్.పి. వి.ఎన్. మనికంఠ చందోలు ఐ. పి. ఎస్. పర్యవేక్షణలో, చిత్తూర్ డి. ఎస్. పి. సాయి నాద్ అధ్వర్యంలో, చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. జయరామయ్య , చిత్తూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. నెట్టికంటయ్య , చిత్తూరు 1 టౌన్,2 టౌన్ స్టేషన్ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల ప్రాంతాలలో ముమ్మర దర్యాప్తు చేసి తమిళనాడు, గుడియాత్తంకు



చెందిన మహమ్మద్ బిలాల్ అను వ్యక్తిని ఈ రోజు మంగళవారం 24.09.2024 కాట్పాడి వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి దొంగలించబడిన సుమారు రూ. 8,00,000/- విలువ కలిగిన 130 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం.దర్యాప్తులో సదరు దొంగ తాళం వేసివున్న ఇళ్ళను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నట్టు తెలిసినది. చిత్తూరు 1 టౌన్ పరిదిలో 03 కేసులు మరియు చిత్తూర్ 2 టౌన్ పరిదిలో 02 కేసుల నందు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు కాబడిన అంతరాష్ట్ర దొంగపై దర్యాప్తులో పాల్గొన్న ఆఫీసర్స్ , ఐడి పార్టీ సిబ్బందిని చిత్తూర్ జిల్లా ఎస్.పి. వి.ఎన్. మనికంఠ చందోలు, ఐపీఎస్, చిత్తూరు డి. ఎస్. పి. శ్రీసాయి నాద్ ప్రత్యకంగా అభినందించారు.



# నాంపల్లిలో 'ఇది మంచి ప్రభుత్వం'

**ఐరాల -సూర్య వాస్తవం :**
చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం,ఐరాల మండలం, నాంపల్లి గ్రామంలో ఐరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వి.గిరిధర్ బాబు అధ్యక్షతన మంగళవారం పంచాయతీలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమములో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు ముళ్ళ ప్రసాద్ రావు హాజరయ్యారు. అనంతరం పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వం వైఫల్యాలు ప్రజలకు వివరించి, ఇప్పటి సీఎం చంద్రబాబు పరిపాలనను ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని తెలిపారు.చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు ముళ్ళ ప్రసాద్ రావు మాట్లాడుతూ, పలు అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్రం దృష్టికి చిత్తూరు జిల్లా అభివృద్ధిలో భాగంగా కొన్ని పరిశ్రమలు తీసుకువస్తారనేసి అలాగే యూనివర్సిటీ విషయంలో లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లానని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ మన జిల్లాకు వచ్చేలా జిల్లా ఎమ్మెల్యేల సహకారంతో పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే పరిసరాలు పరిశుభ్రత గురించి ప్రజలకు వివరిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన




తెలిపారు.రైతులకు వ్యవసాయ విత్తనాలు పంపిణీ చేశారు.నాంపల్లి గ్రామములో గడపగడపకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అతికించి ప్రభుత్వం చేపట్టినటువంటి మంచి పథకాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ నాయకులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలపై పనిభారం తగ్గించాలి

- కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి
- యూనియన్ నాయకులు డిమాండ్
- ఆశ యూనియన్‌తో డిఎం అండ్ హెచ్‌ఓ చర్చలు

**చిత్తూరు– సూర్య వాస్తవం:** ఆశా కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా సంయుక్త సమావేశం యూనియన్ నాయకులతో డిఎంహెచ్వో మరియు సిబ్బంది మంగళవారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా నాయకులు పద్మ, అనురాధ,లీల తదితరులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని పిహెచ్సిలోనూ 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు ఫీల్డ్ పోకుండా కూర్చోబెట్టి మూడుసార్లు హాజరు వేహించడం సరైంది కాదని, ఆశా వర్కర్స్ కి సంబంధంలేని పనులు మందులు వ్యాక్సిన్లు క్యారియర్లు మోపించడం, ఆన్లైన్లో పనులు చేయించడం మానుకోవాలని, ఆసుపత్రులకు కేసులు తీసుకెళు తున్నప్పుడు డ్యూటీలు వేయడం, బెదిరింపులతో డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని, సబ్ సెంటర్లో పిఎస్సి లో ఓపి డ్యూటీలు రద్దు చేయాలని, ఎన్కాస్ టీంలు వచ్చినప్పుడు డ్యూటీలు వేయడం ఆపాలని, ఆశా వర్కర్ల



చేత పరిశుభ్రత పేరుతో రక రకాల పనులు చేయించడం ఆపాలని, అన్ని ఆసు పత్రుల్లో రెస్ట్ రూములు కేటాయించాలని ,ఆశ వర్కర్స్‌కి ఇవ్వాల్సిన రికార్డులు యూనిఫామ్ స్థానికంగానే ఇవ్వాలని లేనిపక్షంలో జిల్లాకు పిలిస్తే టిఏ, డిఏలు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా పాత టూజీ సిమ్ములు ఉండడం వలన ఎలాంటి యాప్లు పని చేయకపోవడం వలన వర్క్ చేయలేక పోతున్నామని 4జి సిమ్ములు ఇవ్వాలని, కొత్త ఫోన్లు ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు మానుకోవాలని, ఆశ డే సందర్భంగా నేలపై కూర్చోబెట్టడం మాను కోవాలని, అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సెలవులు పర్మిషన్లు ఇవ్వాలని, చర్చల్లో చెప్పారు. ఈ సమస్యలు చెప్పినందుకు రేపటి నుంచి పీఎస్సీల్లో కక్ష్య సాధింపు చర్యలు చేపడతారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**నా పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం చేస్తా:డిఎం అండ్ హెచ్ హామీ**

ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు చెప్పిన సమస్యలపై డిఎం అండ్ హెచ్ ఓ సానుకూలంగా స్పందిస్తూ నా పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మందులు బాక్సు మోయడం ఆన్లైన్లో పనిచేయడం ఇలాంటివేవీ కూడా మీరు చేయాల్సిన అవసరం లేదని వీటిపై రాతపూర్వకంగా కిందికి పంపుతామని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని పిఎస్సి నాయకులు పాల్గొన్నారు.





## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అభినందించిన పి.ఆర్ ఉద్యోగ సంఘాలు

**చిత్తూరు– సూర్య వాస్తవం:** పంచాయతీ రాజ్ విభాగంలో పై స్థాయి నుండి దిగువ స్థాయి వరకు అన్ని స్థాయిలలో అధికారులను ఇతర శాఖల నుండి కాకుండా చరిత్రలో మొట్ట మొదటి సారిగా కేవలం పంచాయతీ రాజ్ శాఖ వారినే నియమించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఉద్యోగ సంఘాలు అభినందనలు తెలిపి హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ముఖ్య కార్య నిర్వహణ ధికారిగా భాద్యతలు స్వీకరించిన రవికుమార్ నాయుడు ను పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు జిల్లా పరిషత్ నందు చిరకాలంగా నిలిచి పోయిన పదోన్నతులు, గత సిఇఓ చేపట్టిన అక్రమ సస్పెన్షన్ లు, జెడ్పీ కార్యాలయ భవనం మరమ్మత్తులు, సంఘ భవన మరమ్మత్తులు, జెడ్పీ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలు తదితర అంశాలపై నూతన సిఇఓ వద్ద చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఆనందబాబు, లక్ష్మీపతి యాదవ్, సురేష్, తులసి, చక్రపాణి, విక్రమ్, కుమార్, పాకాల ఎంపిడిఓ పిఎంఆర్ ప్రభాకర్, గుడుపల్లి ఎంపీడీఓ తాజ్, కార్యాలయ పర్యవేక్షకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక వాహనాల షెడ్ తనిఖీ చేసిన కమిషనర్ నరసింహ ప్రసాద్




**చిత్తూరు– సూర్య వాస్తవం:** నగరపాలక సంస్థ వాహనాల షెడ్డును కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ తనిఖీ చేశారు. మంగళవారం కమిషనర్ వాహనాల షెడ్ తనిఖీ చేసి.. వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్యక్రమాల కోసం ఎన్ని వాహనాలు వాడుతున్నారు? ప్రస్తుతం రన్నింగ్ లో ఎన్ని ఉన్నాయి? మరమ్మతులు ఎన్నింటికి చేయించాలి? ఏ విధంగా చేస్తున్నారు అనే అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రిపేరులో ఉన్న వాహనాలను సత్వరం బాగు చేయించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. అనంతరం కమిషనర్ మస్టర్ పాయింట్ ను తనిఖీ చేసి పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదును పరిశీలించారు. నిర్దేశించిన సమయంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా జేసీ విద్యాధరి



**బంగారుపాళ్యం–సూర్య వాస్తవం :** చిత్తూరుజిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాలెం మండల పరిధిలోని, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మంగళవారం చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి సందర్శించి తనిఖీ చేశారు. 63 మంది ఉండాల్సిన విద్యార్థినులు, 62 మంది హాజరు కావడంతో, తర్వాత స్టాక్ రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. నాడునేడు కమిటీలో టాయిలెట్స్ పనులను పరిశీలించారు. తొందరగా పనులను పూర్తి చేయాలని ఉన్నత పాఠశాల హెచ్ఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ డిడి రాజ్యలక్ష్మి, మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, సర్వేయర్ లావణ్య, హాస్టల్ వార్డెన్ గీత తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై అవగాహన

**శాంతిపురం – సూర్య వాస్తవం:**
చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కుప్పం పిడి వికాస్ మర్మత్‌ల ఆదేనుసారం మండల పరిధిలో మేజర్ పంచాయితీ అయిన రాళ్ళబూదుగూరులో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంపై చెత్త దిబ్బలు, క్లోరినేషన్,నీటి ట్యాంకులు, పేడ దిబ్బలు, ముళ్ళపదలు, మురికి కాలువల శుభ్రత గురించి వీటి వలన అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం కార్యక్రమం పై రాళ్లబూదుగూరు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థులచే పారిశుద్ధ్యం పై ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి రవి నాయక్, గ్రామ కార్యదర్శి వనిత, గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, ఎంపీటీసీ లక్ష్మమ్మ, మాజీ కో ఆప్షన్ వాజిద్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం హైమావతి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, స్థానిక నేతలు రామకృష్ణారెడ్డి, యువత అధ్యక్షులు యుగంధర్, తెలుగు యువత మనోహర్, విజయ్ కుమార్, వేలు, పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## భారత్ నుంచి ఆస్కార్‌కు
# నామినేట్ చిత్రాలివే




ఆస్కార్ అవార్డుల రేసులో ఈ ఏడాది దక్షిణ భారత దేశంలో భారీగానే సినిమాలు పోటీపడుతున్నాయి. తెలుగు, తమిళం, మలయాళం నుంచి పలు సినిమాలు ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ ఏడాదికి మన భారతీయ చిత్ర పరిశ్రమ నుంచి మొత్తం 29 చిత్రాలను గుర్తించి వాటిని ఆస్కార్ అవార్డులకు నామినేట్ చేసింది. ఈ మేరకు ఇండియాన్ ఫిలిం ఫెడరేషన్ కార్యవర్గం అధికారికంగా ప్రకటించింది. 2025 ఆస్కార్‌కు లాపతా లేడీస్ ఎంపికైనట్లుగా ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారికంగా ప్రకటించింది. భారత్ నుంచి పలు భాషలకు చెందిన 29 చిత్రాల్లో లాపతా లేడీస్‌ను మాత్రమే ఎంపిక చేశారు.

టాలీవుడ్ నుంచి 'కల్కి 2898 ఏడీ', హనుమాన్, మంగళవారం ఉన్నాయి. ఈ ఏడాదిలో 6 తమిళ చిత్రాలు నామినేట్ లిస్టులో చోటు సంపాదించుకున్నాయి. వాటిలో నటుడు విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటించిన మహారాజా, విక్రమ్ హీరోగా నటించిన తంగలాన్, సూరి ప్రధాన పాత్రను పోషించిన కొట్టుక్కాళి, రాఘవలారెన్స్, ఎస్‌జే సూర్య కలిసి నటించిన జిగర్తండా డబుల్ ఎక్స్, మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన వాళై, పారి ఎలవళగన్ కథానాయకుడిగా నటించి, దర్శకత్వం వహించిన జమ చిత్రాలు చోటు చేసుకున్నాయి. మలయాళం నుంచి ఆట్టం, ఆడుజీవితం (ది గోట్ లైఫ్), ఆల్ వి ఇమాజిన్ యూజ్ లైట్, ఉళ్ళొజుక్కు వంటి చిత్రాలు ఉన్నాయి. ఇలా మొత్తంగా సౌత్ ఇండియా నుంచి 13 సినిమాలు ఆస్కార్ కోసం నామినేట్ అయ్యాయి. అయితే భారతీయ చిత్ర పరిశ్రమ ఎంపిప 29 సినిమాల్లో 'లపతా లేడీస్' మాత్రమే ఆస్కార్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. త్వరలో మిగిలిన సినామాల గురించి అధికారంగా ప్రకటన రానుంది.

## సినిమాల జోరు పెంచిన రజనీకాంత్



జై లర్ సినిమా తర్వాత హీరో రజనీకాంత్ తన సినిమాల జోరు పెంచారు. గతంలో ఎన్నడూ లేనంతగా వరుసగా సినిమాలు తీసేందుకు షెడ్యూళ్లు ఖరారు చేసుకుంటున్నారు. అక్టోబర్ 10న వేట్టైయాన్ విడుదల కానుంది. ఈ సినిమాతోపాటుగా ఆయన 'కూలీ' చిత్రాన్ని కూడా పట్టాలెక్కించారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా షూటింగ్ పనులు కూడా చాలా వేగంగా జరుగుతున్నాయి. దాదాపు చిత్రీకరణ కూడా పూర్తి కావచ్చింది. ఈ సినిమా తర్వాత నెల్సర్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' ప్రాజెక్టులో రజనీ ఎంట్రీ ఇస్తారు. ఈ సినిమాల తర్వాత కొత్తగా మరో ప్రాజెక్టుకు రజనీకాంత్ గ్రీన్ సిగల్ ఇవ్వనున్నట్లుగా సమాచారం. గతేడాదిలో '2018' సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న మలయాళ దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్‌తో రజనీ సినిమా ఓకే అయినట్లుగా సమాచారం.

## 'జటాధర' కొత్తపోస్టర్ విడుదల



సుధీర్‌బాబు హీరోగా రూపొందుతున్న చిత్రం 'జటాధర'. 2025 శివరాత్రికి ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి కొత్తపోస్టర్‌ను మేకర్లు విడుదల చేశారు.



# చెస్ ఛాంపియన్స్‌కు ఘన స్వాగతం




చెస్ ఒలింపియడ్-2024 టైటిల్‌ను చేజిక్కించుకున్న భారత పురుషుల, మహిళల గ్రాండ్‌మాస్టర్లకు ఘన స్వాగతం లభించింది. చెన్నై విమానాశ్రయంలో ఆర్. ప్రజ్ఞానంద, వైశాలి, శ్రీనాథ్‌లకు ప్రభుత్వం తరఫున క్రీడామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో గ్రాండ్‌మాస్టర్లకు మెడలో పూలదండలు వారు ఘన స్వాగతం పలికారు. భారత చెస్ ఒలింపియాడ్ జట్టు కెప్టెన్ శ్రీనాథ్ మాట్లాడుతూ.. 45వ చెస్ ఒలింపియాడ్‌లో ఈ ఏడాది రెండు విభాగాల్లో భారత్‌కు స్వర్ణ పతకాలు దక్కడం పట్ల సంతోషంగా ఉన్నామని, ఇంతకుముందు రష్యాతో సంయుక్త విజేతగా మాత్రమే నిలువగలిగామని, కానీ ఈసారి ఒంటరిగా బంగారు పతకం సాధించడం మరింత ఉత్సాహాన్నిచ్చిందన్నారు. వైశాలి మాట్లాడుతూ.. స్వర్ణ పతకం సాధించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. గతసారి చెన్నైలో జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో కాంస్య పతకం సాధించాం. అప్పుడు గోల్డ్ మెడల్ గెలవకపోవడం చాలా బాధగా ఉంది. కానీ ఇప్పుడు గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉంది. భారత పురుషుల జట్టు గెలిచింది. అయితే అత్యధిక పాయింట్ల తేడాతో మహిళల జట్టు ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది మరియు మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలుచుకుంది, రెండు మ్యాచ్‌లు గెలిచి పతకాన్ని గెలుచుకుంది. ఘన స్వాగతం లభించింది. భారత పురుషుల బృందానికి కెప్టెన్‌గా రమేశ్‌బాబు ప్రజ్ఞానంద కెప్టెన్‌గా ఉన్నారు. వీరు మంగళవారం నగరానికి చేరుకోగా వీరికి అధికారులు ఘనంగా స్దాగతం పలికారు. గుకేశ్ మాట్లాడుతూ.. ఈ సిరీస్‌లో తామంతా సమిష్టిగా రాణించామని, అందరూ మంచి ఫామ్‌లో ఉండడం కలిసొచ్చిందని చెప్పుకొచ్చాడు. 11వ రౌండ్‌లో తొలి 3 రౌండ్లు ముగిసేసరికి ఫలితం తేలిపోయిందన్నాడు. చైనాకు చెందిన డిఫెండింగ్ ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరెన్ తాను ఆడాలని ఆశించానని చెప్పుకొచ్చాడు. అతను రానప్పటికీ, ప్రత్యామ్నాయం కోసం సిద్ధంగా ఉన్నాను. కెప్టెన్ శ్రీనాథ్ వ్యూహంతో తాను మొదటి బోర్డ్‌లో ఆడించేలా చేసాడు. అందుకే తాను, అర్జున్ ఎరిగైసి నిలకడగా గెలవగలిగామన్నాడు. చెన్నైలో జరిగిన చివరి చెస్ ఒలింపియాడ్‌లో మేము చేసాము. వ్యక్తిగత ఈవెంట్‌లో స్వర్ణం గెలవడం అదనపు ఆనందంగా ఉంది. మేము ఇప్పుడు స్వర్ణం సాధించగలిగాము. భారత జట్టు ఉమ్మడి కృషికి దక్కిన ఫలితం అని చెప్పుకొచ్చాడు.

## రిఫరీ, అంపైర్, టీవీ అంపైర్లు అందరూ మహిళలే
### - రిఫరీ ప్యానల్‌లో జిఎస్ లక్ష్మికి చోటు

**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) సంచలన నిర్ణయం తీసుకుంది. యుఎఇ వేదికగా అక్టోబర్‌లో జరిగే టి20 ప్రపంచకప్ బాధ్యతలన్నీ మహిళలపై అప్పగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే భారత మహిళా ఐసిసి రిఫరీ జిఎస్ లక్ష్మికి అరుదైన గౌరవం దక్కింది. మ్యాచ్ రిఫరీల ప్యానల్‌లో ఈమెకు చోటు దక్కింది. ఈ టోర్నమెంట్‌కు ఐసిసి ముగ్గురు మ్యాచ్ రిఫరీలను ప్రకటించగా.. అందులో జిఎస్ లక్ష్మి ఒకరు. ఈసారి టోర్నమెంట్ మొత్తం అంపైర్లు, రిఫరీ, థర్డ్ అంపైర్లను ఆడవాళ్లనే తీసుకుంది. ఇక వరల్డ్ కప్ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేయనున్న వాళ్లలో క్లెయిర్ పొలొసాక్ అనుభవజ్ఞురాలు. ఆస్ట్రేలియాకు చెందిన ఆమె గతంలో నాలుగు వరల్డ్ కప్ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించారు. గత వరల్డ్ కప్‌లో టీవీ అంపైర్‌గా పనిచేసిన సూ రెడ్‌ఫెర్న్ మరోసారి అదే పాత్ర పోషించనుంది. ఇక.. జింబాబ్వేకు చెందిన సారాహ్ దంబనవన తొలిసారి

## ఐసిసి సంచలన నిర్ణయం

మహిళల టి20 వరల్డ్ కప్ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేయనుంది. మెగా టోర్నీ మ్యాచ్‌ల బాధ్యతలను పూర్తిగా మహిళలకే అప్పగిస్తూ మంగళవారం ఐసిసి సంచలన ప్రకటన చేసింది. టి20 వరల్డ్ కప్ కోసం ఐసిసి 10మందితో కూడిన మహిళా అంపైర్లను ఎంపిక చేసింది. అక్టోబర్ 3న యుఎఇ వేదికగా మహిళల టి20 వరల్డ్ కప్ మొదలవ్వనుంది.

### 'స్కిల్స్ క్యాంప్' పట్ల హర్మన్ సంతృప్తి

ప్రపంచకప్ దృష్ట్యా ఆటగాళ్లకు భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) ఏర్పాటు చేసిన సన్నాహాల పట్ల కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సంతృప్తి వ్యక్తం చేసింది. మెగా టోర్నీ దృష్ట్యా ఆటగాళ్లకు యోగ, స్పోర్ట్స్ సైకాలజీ, అథ్లెటిక్స్ 'స్కిల్స్ క్యాంప్'లను తదితరు ఏర్పాట్లను చేసింది. ఈ సందర్భంగా హర్మన్ మాట్లాడుతూ.. ఆటగాళ్లు ఒత్తిడి జయించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడింది. 2009 నుంచి ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌ను నిర్వహిస్తుండగా.. ఈ టోర్నీలో భారత్




అత్యుత్తమ ప్రదర్శన 2020 టోర్నీలో ఫైనల్‌కు చేరడమే. ఆ ఏడాది జరిగిన ఫైనల్లో భారతజట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. అలాగే 2017లో ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరినా.. ఆ ఏడాది ఇంగ్లండ్ చేతిలో ఓటమిపాలై రన్నరప్‌కే పరిమితమైంది. 2020 నుంచి హర్మన్ ప్రీత్ కౌర్ భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. అక్టోబర్ 3 నుంచి యుఎఇ వేదికగా ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ జరగనున్న సంగతి తెలిసిందే.



### ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి
**- జీడీనెల్లూరు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న!**

**పాలసముద్రం - సూర్య వాస్తవం :** మండలంలో వెంగళ రాజు కుప్పం పంచాయతీ కన్నికాపురం బస్టాండ్ వద్ద ప్రమాదవశాత్తు ఇసుక అక్రమ రవాణా లారీ బోల్తా పడటంతో స్పందించిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక లారీ ఆనవాలు దొరికిన వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలని.ఇసుక దొరక లేదంటే ఇసుక అక్రమ రవాణా దారులు దొరలాగా తమిళనాడుకు వెళ్లిపోయేవాళ్ళని. దినిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ నియోజకవర్గంలో ఉన్న వనరులు నియోజకవర్గ ప్రజలకు చెందాలని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ లక్ష్యం ఆశయాలు నెరవేరాలంటే అక్రమ ఇసుక రవాణాను పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు మైన్స్ అధికారులు అరికట్టాలని ఈఇసుక అక్రమంలో ఎంతటి వారైనా వెనుక ఎంతటి బడా నాయకులు ఉన్నా పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి, క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లతీష్ , నాయకులు రాఘవ, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు మృతి



**బంగారుపాలెం - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం పాలేరు గ్రామానికి చెందిన వి.చలపతి (33) తండ్రి వెంకటేష్ వడ్డెర కులానికి చెందిన ఇతను మేరీ స్కూల్ వ్యాన్ డ్రైవర్‌గా పనిచేయుచున్నాడు. వారం రోజులుగా కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది తన ఇంటిలో మిద్దపైన సిమెంటు రేకులకు అమర్చిన ఇనుప కమ్మీకి చీరతో ఉరివేసుకుని మంగళవారం ఉదయం ఏడు గంటలకు చనిపోవడం జరిగింది. ఇతనికి ఒక కుమారుడు కుమార్తె చిన్న పిల్లలు కలరు. ఇతని భార్య ఢిల్లీ పద్మజ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారుపాలెం ఏఎస్ఐ మల్లప్ప నాయుడు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**కుప్పం- సూర్య వాస్తవం :** స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కుప్పం మండలం విద్యాశాఖ అధికారి -2 , కుప్పం మండల నోడల్ హెడ్మాస్టర్ వెంకటేష్ బాబు, ముఖ్య అధ్యక్షులు కుప్పం షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మహేష్ ల చేతుల మీదుగా ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. అండర్ 14 బాలురు, బాలికలకు, అండర్ 17 బాలురు, బాలికలకు అథ్లెటిక్స్, యోగ, చెస్, బాడ్మింటన్ క్రీడలలో క్రీడా పోటీలు నిర్వహించారు. నాలుగు కేటగిరీలలో 600కు పైగా క్రీడాకారులపై క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కుప్పం మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు విజయవంతంగా పూర్తి చేశారు.

# పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా జనసైనికుల సామూహిక దీక్ష

**కుప్పం- సూర్య వాస్తవం :** తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తంగా డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన సామూహిక దీక్షకు మద్దతుగా కుప్పం పట్టణంలో శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారి ఆలయంలో జనసేన పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో వేద పండితులు చేత అనర్హత ఘృత మిశ్రమ మోదక నివేదన భక్షణ దోష ప్రాయచ్చిత్తార్థం లోకకళ్యాణార్థం దేవతా హోమం నిర్వహించి అనంతరం అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరామహిళలు నవనీత విజయలక్ష్మి కస్తూరీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



### 100 రోజుల పాలనకు
# ప్రజలు పెట్టిన పేరు 'ఇది మంచి ప్రభుత్వం'
**- ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**

**నార్పల- సూర్య వాస్తవం:**
సీఎం చంద్రబాబు సారథ్యంలోని ప్రజా రంజక పాలనకు ప్రజలు మెచ్చి "ఇది మంచి ప్రభుత్వం " అని పేరుతో రాష్ట్ర ప్రభుత్వంకు కితాబు ఇస్తున్నారని శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కొనియాడారు. మంగళవారం శింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అధితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మినీ గోకులం పథకం కింద 2.5






సెంట్ల స్థలంలో షెడ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ భూమి పూజ చేశారు. అలాగే రాచేపల్లి, చక్రాయపేట, వెస్ట్ నరసాపురం, శింగనమల, తరిమెల గ్రామ పంచాయితీలకు స్వచ్ఛ భారత్ కింద 5 ట్రాక్టర్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పంపిణీ చేశారు. గత 5 ఏళ్లలోవైసిపిపాలనలో వీధి దీపాలు, రోడ్లు గురించి పట్టించుకోలేదని ప్రజలు ఎమ్మెల్యేతో వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే మౌలిక సదుపాయాలలో భాగమైన సీసీ రోడ్లు కు మండలానికి 2 కోట్ల 25 లక్షలు మంజూరు పట్ల మండల ప్రజలు కూటమి ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో సమస్యలు చెప్పుకునేందుకు ప్రజాప్రతినిధులు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం 100 రోజుల్లోనే అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేసి చూపడంతో ప్రజలే పరిపాలనకు "ఇది మంచి ప్రభుత్వం" అని పిలచటాన్నే ప్రభుత్వ పెద్దలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారన్నారు. వర్షాలకు తగ్గట్టుగా పంటల సాగుకి కూటమి ప్రభుత్వంలో శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు సూచనలు ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. క్రాపు బుకింగ్ నమోదు చేసేందుకు తేదీని పొడిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శాలిని, కృష్ణమూర్తి, మసుల్ చంద్ర మోహన్, గోరంట్ల మారుతి నాయుడు, చిదంబర దొర, శశికళ, తదితరులు పాల్గొన్నారు.



### తక్కువ పెట్టుబడులతో
# ఎక్కువ దిగుబడులు సాధించాలి
**- 'పొలం పిలుస్తోంది'పై రైతులకు అవగాహన**




**పాలసముద్రం - సూర్య వాస్తవం :**
మండలంలో మొట్టమొదటగా వనదుర్గాపురం పంచాయతీలో మంగళవారం పొలం గట్లు మీద రైతులకు పొలం పిలుస్తుంది అవగాహన కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇకపై వారంలో రెండు రోజులు నిర్వహణ ఉంటుందని. రైతులు వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం "పొలం పిలుస్తోంది" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగా మండలంలో వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తామని.వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పట్టు, పరిశ్రమ,సేంద్రియ, మార్కెటింగ్ శాఖల అధికారులు పొలంబాట పట్టే దిశగా ప్రభు త్వం సంకల్పించింది. ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పిస్తారని.ఖరీఫ్, రబీ సాగుల్లో నాలుగు నెలల వం తున "పొలం పిలుస్తోంది" నిర్వహించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. అధికా రులు రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతో పాటు లోపాలు గుర్తిస్తారని.ఈ వివరాలు రాష్ట్రస్థాయి అధికారులు పరిశీలించనున్నారు. పంట దిగుబడి తగ్గడానికి కారణాలు తెలుసు కోవడం, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి భూసారం పెంచేలా సూచనలు చేయడం, భూసార కార్డుల పంపిణీ, తుంపర, బిందు సేద్యం ప?థకం దిశగా ప్రోత్స హించడం చేస్తారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ, రైతు మిత్ర సంఘాల ఏర్పాటు, వ్యవసాయ సంఘాల ద్వారా రుణాలు మంజూరు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించనున్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న 14 శాఖల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ యశస్విని, సర్పంచ్ నరసింహ రాజు, వ్యవసాయ, వెటర్నరీ సిబ్బంది శంకర్, నాదముని, పుష్ప, మధు, భాస్కర్ నాయక్, ప్రతాప్, మునియమ్మ, రైతులు రామకృష్ణారాజు, శ్రీనివాసులు,శీను రాజు, రామ్ ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు దుకాణంలో చోరీ
**- దొంగతనం ఆనవాళ్లు బయటపడకుండా హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లిన దొంగలు**






**మైదుకూరు- సూర్య వాస్తవం:**
కడప జిల్లా మైదుకూరు పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ దగ్గరలో ఉన్న బద్వేల్ రోడ్డున ఉన్నటువంటి ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మిట్టా జ్యువెలర్స్‌లో చోరీకి పాల్పడి దొంగలు దాదాపు కేజీ బంగారం వెండి వస్తువులు ఎత్తుకెళ్లిన దొంగలు పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలతో పాటుగా,వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని స్పష్టం చేసిన దుకాణం యజమాని మిట్ట సుబ్బరాయుడు తెలియజేశారు. గత మూడు రోజులుగా మూసి ఉన్న దుకాణాన్నిసోమవారం తెల్లవారుజామున తెరవడంతో బయటపడ్డ దొంగతనం. ఆనవాళ్లు బయటపడకుండా సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ ను ఎత్తుకెళ్లిన దొంగలు జ్యువెలరీ షాప్ వెనకనుంచి బాత్రూం కు రంద్రం వేసి షాప్ లోకి చొరబడిన దొంగలుఈ విషయంపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేయడం జరిగింది.ఇటువంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతూ ఉండటంతో దొంగల భయంతో కడప జిల్లా ప్రజలను అదలిస్తూ దొంగలు ఎవరు లేని సమయాన్ని చూసుకొని కాపు కాసి పకడ్బందీగా తన చేతివాటాన్ని చూపిస్తున్నారు.



### లక్కిరెడ్డిపల్లెను
# కరువు మండలంగా ప్రకటించాలి
**- రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు**

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:**
లక్కిరెడ్డిపల్లె మండల వ్యాప్తంగా తీవ్రమైన కరువు చాయలు అలుముకున్నాయని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో చౌటపల్లి గ్రామ పరిధిలోని వెంకటసుబ్బయ్య, చెల్లు శ్రీనివాసుల ఎండిన వేరుశనగ పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 1926 ఎకరాలలో వేరుశనగ పూర్తిగా ఎండిపోయి రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు ఎకరాకు 20వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సకాలంలో వర్షాలు రాక పంట కళ్ళముందే ఎండిపోవడం చూసి బోరున విలపిస్తున్నారు అన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలలో తాగడానికి మంచినీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.తక్షణం లక్కిరెడ్డిపల్లిను కరువు మండలంగా ప్రకటించి 1926 ఎకరాలకు ఈ క్రాప్ బుకింగ్ చేసి పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని,నష్టపోయిన వేరుశెనగ ప్రత్యామ్నాయంగా ఉలవలు, పెసర్లు, అలసందలు ఉచితంగా పంపిణీ చేసి ఎండిపోయిన ప్రతి వేరుశనగ రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు జి.శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.



## ‘ఇది మంచి ప్రభుత్వం’ కర్ర పత్రాల పంపిణీ

పాలసముద్రం - సూర్య వాస్తవం : కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బాలకృష్ణ పురం పంచాయతీ అధ్యక్షుడు మగిదాస్ అన్నారు. పాలసముద్రం మండలం బాలకృష్ణపురం పంచాయతీలో అధికారులతో కలిసి పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంపు చేయడంతో పాటు, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందించిన విషయం ప్రజలకు వివరించి, అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి 15 వేల రూపాయల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా పిఎస్ మునిరత్నం



**కుప్పం- సూర్య వాస్తవం :** కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అత్యంత సన్నిహితులైన పిఎస్ మునిరత్నంను ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడిగా నామి నేటెడ్ పదవిలో ప్రభుత్వం నియ మించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేషన్లకు అధ్యక్ష ఉపాధ్యక్షులను మంగళవారం ప్రకటించింది అందులో భాగంగా కుప్పం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీలో ఆవిర్భావం నుండి అంకితభావంతో పనిచేస్తున్న పిఎస్ మునిరత్నంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేయడం పట్ల ఆ పార్టీ శ్రేణుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. గతంలో పిఎస్ మునిరత్నం నిర్వహించిన పదవులకు వన్నెతెచ్చారని అలాగే ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పదవిలో ఉపాధ్యక్షుడిగా ఉంటూ కుప్పం నియోజకవర్గ పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు యాజమాన్యం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ శ్రేణులు కోరారు.

## దివ్యాంగులకు గృహోపకరణాల పంపిణీ



**పులివెందుల - సూర్య వాస్తవం:** దివ్యాంగులకు గృహోపకరణాలను పంపిణీ చేయడం జరిగిందని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం టీస్టాల్ దస్తగిరి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆయన కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో వారి కుమార్తె ప్రీతి చైతన్య, సహచర మిత్రులు లోమడ జనార్దన్ రెడ్డి తదితరులు దస్తగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దస్తగిరి కుటుంబ సభ్యులు 30 మంది దివ్యాంగులకు గృహో పకరణాలైన నాన్ స్టిక్ కుక్ వేర్స్ పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి సతీమణి పద్మావతి, కుమార్తె ప్రీతిచైతన్య, టీచర్ కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, ప్రసాద్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులలో పంటలు సాగు చేయాలి

### - వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి

**దువ్వూరు- సూర్య వాస్తవం :** రైతులు యాజమాన్య పద్ధతిలో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం దువ్వూరు మండలంలోని ఇడమడక, నారాయణపల్లి గ్రామాలలో జరిగింది. ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామములో సాగు చేసిన ప్రధాన పంటలలో ఉత్తమ యాజమాన్యం పద్దతులు తెలియజేశారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ, వరిలో కాండం పురుగు నివారణ, సేంద్రియ పద్దతులు రైతులకు తెలియ జేయమన్నారు. రైతు సేవ కేంద్రంలో సేవలు, ఇన్పుట్ సబ్సిడీపై డ్రిప్ అండ్ స్ప్రింకలర్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్, వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.




### రైతులకు ఆధునిక వ్యవసాయ

# సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలి

### - మండల వ్యవసాయ అధికారి కే.శ్రీదేవి



**చెన్నూరు - సూర్య వాస్తవం:** రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలం లోని రాచినాయపల్లి రామనపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులుతో కలసి ఆయా గ్రామాలలో పంటల సాగు అలాగే తెగుళ్లు వాటి నివారణ పై రైతులతో చర్చించడం జరిగినది. అదేవిధంగా ఆమె రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం. అలాగే ఉద్యాన శాఖ, పశువైద్య శాఖ, డ్రిప్పు స్ప్రింక్లర్ల పథకాలు పై అవగాహన కల్పించడం తో పాటు, తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికరాదాయం దిశగా ప్రోత్సహించడం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగినది. అంతేకాకుండా వ్యవసాయ శాఖ అధికారిని ప్రొద్దుతిరుగుడు విత్తనాలు ఎన్.డి. ఎస్ హెచ్ 1012 (చిన్న సముదాయాలు) ఉచితంగా అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా జీవ నియంత్రణ, శిలీంద్ర కారకా లైన ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివి పిచికారి చేసుకొని తెగుళ్ల నివారణకు ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగినది. అలాగే వరిలో ఆకు ముడత పురుగును గుర్తించి వేప నూనెను పిచకాలి చేసి గుడ్డు దశలోనే పురుగు నివారణ చేయాలని ఆమె రైతులకు సూచించారు. ఉద్యాన శాఖ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ, బొప్పాయి సాగు చేసుకున్న రైతులకు రాయితీ ఇవ్వడం జరుగుతుందని, డ్రిపు వేసుకొని మల్చింగ్ వేసుకున్నట్లయితే వారికి రాయితీ వర్తిస్తుందని ఆమెతెలియజేశారు. పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ యరపు రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీలో మినీ గోకులాలు 90శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయని పశువులకు గాలికుంట టీకాలు వేయించుకోవాలని, రైతులకు తెలియజేశారు. మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, బోర్లు ఉన్న రైతులు డ్రిప్పు స్ప్రింగ్ కలర్లు రాయితీ మీద పెట్టుకోవచ్చని రైతులకు తెలియజేశారు. డ్రిప్పు 5 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీ 5 కన్నా ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులకు 70 శాతం సబ్సిడీ, స్ప్రింక్లర్లు 50 శాతం రాయితీ మీద ఇవ్వడం జరుగుతుంది. కావలసిన రైతులు ఆర్ఎస్కే పరిధిలో గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఏపీ సీఎన్ ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ఎల్ 2 కే.వెంకటయ్య మాట్లాడుతూ, జీవామృతం తయారీ విధానం దాని ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ యు. సునీల్ ,పూజిత, రమణమ్మ, రైతులు పాల్గొన్నారు.







# డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలి

**చెన్నూరు- సూర్య వాస్తవం :** చెన్నూరు మండలం బుడ్డాయ పల్లె గ్రామంలోని గ్రామ దేవత గాలమ్మ గుడి నుంచి గోపవరం వెళ్లే దారిలో 15 అడుగుల మేర డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి రోడ్డుపై వర్షం నీరు నిలవకుండా చూడాలని స్థానిక బుడ్డాయ పల్లె ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని ఈ డ్రైనేజీ కాలువ నిర్మించాలని వారు తెలియజేస్తున్నారు. ఈ రహదారిలో గత ప్రభుత్వంలో సిమెంట్ రోడ్డు నిర్మించారు. కానీ ఈ రోడ్డు ఎత్తు పల్లాలుగా ఉండడంతో వర్షపు నీరు నిలిచి రోడ్డుపై ఉన్న మట్టితో కలిసి పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కరంగా మారింది. ఈ రహదారి గుండా 15 అడుగుల మేర డ్రైనేజీ కాలువ లేకపోవడంతో వర్షం నీటితో రోడ్డు అస్త వ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. ఈ రహదారి గుండా



మండలంలోని ఉప్పరపల్లి, గోపవరం, పుష్పగిరి, శివాల పల్లి, గ్రామాలకు ప్రయాణం చేస్తుంటారు. రోడ్డు అస్తవ్యస్తంగా మారి ప్రజలకు అసౌకర్యంగా మారింది. గ్రామంలో ఏర్పాటైన ప్రధాన డ్రైనేజీ కాలువకు ఈ 15 అడుగుల డ్రైనేజీ కాలువను అను సంధానం చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వంలో ప్రజలు పలుమార్లు మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది .అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు మౌలిక వసతులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. మండల అధికారులు ప్రజాప్రతినిధులు తగు విధంగా స్పందించి డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ఎంఈఓని తక్షణమే సస్పెండ్ చేయాలి

## - పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్

**రాయచోటి - సూర్య వాస్తవం:** సంబేపల్లి మండల విద్యాశాఖాధికానిగా విధులు నిర్వహిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎంఈఓ 1 రమాదేవిని తక్షణమే సస్పెండ్ చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు.పట్టణంలో డైట్ పాఠశాలలో మాట్లాడుతూ.. తమ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ లను తాను ఉపయోగించే కారును శుభ్రం చేయడానికి ఉపయోగించడం దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు. అంతేకాక పాఠశాలల తనిఖీకి తాను వెళ్లేటప్పుడు తన కార్యాలయంలో పనిచేసే ప్రదీప్ ను తన కారు డ్రైవర్ గా ఉపయోగించు కోవడం ఎంఈఓ 1 రమాదేవి అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్యోగులను ఎంతో గౌరవంగా చూస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల అవహేళన చేస్తూ, అవమానిస్తూ ఉన్న ఇటువంటి ఎంఈవో ల వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి వర్గానికి చెందిన ఎంఈఓ 1 రమాదేవి గత ఎన్నికలలో తెలుగుదేశానికి ఓటు వేసిన ఉపాధ్యాయులను టార్గెట్ చేస్తూ వేధించడం అన్యాయమన్నారు. గత మార్చి లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా విద్యాశాఖ అధికారి పంపిన ఇన్విజిలేటర్ల జాబితాను మొత్తం మార్చి తనకు అనుకూలమైన ఉపాధ్యాయులను పరీక్షల విధులకు కేటాయించడం, వారి ద్వారా పగడ్బందీగా నిర్వహించవలసిన పరీక్షలను అపహాస్యం చేసిన నైజం ఆమెదన్నారు. పరీక్షల సమయంలో పరీక్ష పత్రాలను ఓపెన్ చేసిన తర్వాత అక్కడే



ఉండి తరువాత బయటకు రావడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపితే అసలు విషయాలు బయటకు వస్తాయన్నారు. కాబట్టి ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకొని అవినీతి అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సంబేపల్లి మండల ఎంఈఓ 1 రమాదేవిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ..



**అమరావతి-సూర్య వాస్తవం:** ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. ఈ నియమకాల్లో టిడిపితోపాటు జనసేన, బిజెపి నేతలకు ప్రాధాన్యం కల్పించారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా టిడిపి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను ప్రభుత్వం నియమించింది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్, శాప్ ఛైర్మన్‌గా రవినాయుడును ఎంపిక చేసింది.

**కార్పొరేషన్- ఛైర్మన్‌ల వివరాలివే..**

వక్ఫ్‌బోర్డు- అబ్దుల్ అజీజ్ (టిడిపి)
శాప్- అనిమిని రవి నాయుడు (టిడిపి)
గృహనిర్మాణ సంస్థ- బత్తుల తాతయ్యబాబు (టిడిపి)
ఏపీ ట్రైకార్- బరగం శ్రీనివాసులు (టిడిపి)
ఏపీ మారిటైం బోర్డు- దామచర్ల సత్య (టిడిపి)
సీడాప్- దీపక్‌రెడ్డి (టిడిపి)
20 సూత్రాల అమలు కమిటీ- లంకా దినకర్ (బిజెపి)
మార్క్‌ఫెడ్- కర్రోతు బంగార్రాజు (టిడిపి)
సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్- మన్నె సుబ్బారెడ్డి (టిడిపి)
ఏపీఐఐసీ- మంతెన రామరాజు (టిడిపి)
పద్మశాలి కార్పొరేషన్- నందం అబద్ధయ్య (టిడిపి)
ఏపీటీడీసీ- నూకసాని బాలాజీ (టిడిపి)
ఏపీఎస్ ఆర్టీసీ- కొనకళ్ల నారాయణ, వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం (టిడిపి)
పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్పొరేషన్- పీలా గోవింద సత్యనారాయణ (టిడిపి)
లెదర్ ఇండిస్టీస్ కార్పొరేషన్- పిల్లి మాణిక్యాల రావు (టిడిపి)
వినియోగదారుల రక్షణ కౌన్సిల్- పీతల సుజాత (టిడిపి)
ఎంఎస్ఎంఈడీసీ- తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన)
పౌరసరఫరాల కార్పొరేషన్- తోట మెహర్ సీతారామ సుధీర్ (జనసేన)
ఏపీటీపీసీ- వజ్జ బాబూరావు (టిడిపి)
ఏపీ టిడ్కో- వేములపాటి అజయ్ కుమార్ (జనసేన)

**ఛైర్మన్లను నియమించిన కార్పొరేషన్లు ఇవే..**

1 వక్ఫ్ బోర్డు -అబ్దుల్ అజీజ్
2 స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ -అనిమిని రవినాయుడు
3 ఏపీ హౌసింగ్ బోర్డ్ -బత్తుల తాత్యబాబు
4 ఏపీ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సహకారం - బొరగం శ్రీనివాసులు
5 ఏపీ మారిటైమ్ బోర్డ్ - దామచర్ల సత్య
6 సీడాప్(ఏపీలో ఉపాధి కల్పన, ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ కోసం సొసైటీ) - దీపక్ రెడ్డి
7.20 పాయింట్ ఫార్ములా- లంకా దినకర్ (బీజేపీ)
8. ఏపీ మార్క్‌ఫెడ్ - కర్రోతు బంగార్రాజు
9 ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - మన్నె సుబ్బారెడ్డి
10 ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏపీఐఐసీ -మంతెన రామరాజు
11 ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ - నందం అబద్ధయ్య
12 ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్- నూకసాని బాలాజీ
13 ఏపీఎస్ఆర్‌టీసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ - కొనకళ్ల నారాయణ, పిఎస్ మునిరత్నం
14 ఏపీ అర్బన్ ఫైనాన్స్ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ -పీలా గోవింద సత్యనారాయణ
15 లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - పిల్లి మాణిక్యాల రావు
16 ఏపీ రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి -పీతల సుజాత
17 ఏపీ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - తమ్మిరెడ్డి శివశంకర్(జనసేన)
18 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ - తోట మెహర్ సుధీర్( జనసేన)
19 ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ - వజ్జా బాబురావు
20 ఏపీ టౌన్‌షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ఏపీ టీడ్కో - వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన)

# మాజీసైనికుల కోసం ప్రత్యేక కార్పోరేషన్



**పలాస - సూర్య వాస్తవం:** మాజీ సైనికుల అభ్యున్నతికి తోడ్పాటునందించేందుకు కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని మాజీ సైనికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను పార్టీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కట్టుకున్న వారిని, కన్నవారిని, పిల్లలను విడిచి ప్రాణాలకు తెగించి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ దేశ భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని చెప్పారు. అయితే తమ కష్టాన్ని గుర్తించి తమ అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భద్రతకు ప్రాణాలర్పించేందుకు కూడా వెనుకాడని వీరులు ఉద్యోగ విరమణ పొందాక మిగిలిన జీవితాన్ని చక్కదిద్దుకునేందుకు ఓ చక్కని వేదికగా ఈ కార్పొరేషన్ ఉపయోగ పడుతుందన్నారు. దేశసేవలో పునీతమైన మాజీ సైనికుల కోసం ఎంత చేసినా తక్కువేనని, వారి అభ్యున్నతి కోసం ప్రణాళికలు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను అక్కున చేర్చుకుంటుందన్నారు. ఎమ్మెల్యేను కలసినవారిలో ఐ.ఎం.రావు, బి.బారికి, యు.వెంకటరావు, బి.బాబూరావు, కె.దుర్యోధన, ఐ.తాతారావు, విజయకుమార్, భావన ఢల్లేశ్వరరావు, భావన పద్మనాభం తదితరులున్నారు.

# విద్యార్థినులకు గుడ్‌టచ్.. బ్యాడ్‌టచ్‌పై అవగాహన





**పలాస - సూర్య వాస్తవం:** బాలికలు ఎవ్వరికీ భయ పడాల్సిన అవసరం లేదని, ఆడపిల్ల అంటే ఆడపులిలా ఉండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో), ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్), హోప్ ఫర్ లైఫ్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ అంశాలతో పాటు బాలికలు ప్రస్తుత సమాజంలో ఎలా మసలుకోవాలనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ బాలికలు కుటుంబ సభ్యుల నుంచి గాని బయట వ్యక్తుల నుంచి గాని ఇబ్బందులు ఎదురయితే తప్పనిసరిగా తల్లితో ఆ సంఘటనను పంచుకోవాలని సూచించారు. ఎవరేమన్నా తల దించుకుని మహిళలు వెళ్లే రోజులు పోయాయని, ఇంకా ఆ పాత మూస పద్ధతుల్లోనే జీవిస్తూ ఉంటే సమాజంలో మహిళలపై అఘాయి త్యాలు, ఆకృత్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మానసికంగా ధృఢంగా ఉంటూ ఆకతాయిల చేష్టలను ధైర్యంగా ఎదుర్కొని తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే కౌమార దశలో ఉన్న బాలికలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. కార్యక్రమానికి కారకులైన నాట్స్ పూర్వపు చైర్మన్ అప్పసాని శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హోప్ ఫర్ లైఫ్ ప్రతినిధులు డాక్టర్ హిమజ, ఆశాజ్యోతిలతో పాటు సైకాలజిస్టులు డాక్టర్ సంగీత, డాక్టర్ దామోదర్ పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు పై సర్కార్ కసరత్తు



**కాకినాడ- సూర్య వాస్తవం:** ఏపీ ప్రభుత్వం కొత్త పింఛన్లపై కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ నుంచి కొత్త పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వంలో తొలగించిన లక్షల మంది లబ్ధిదారుల వివరాలను సేకరిస్తోంది. గ్రామ సభలు నిర్వహించి ఆరు అంచెల తనిఖీల తర్వాత వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల్లో అర్హులు, అనర్హులను గుర్తించనున్నారు. లబ్ధిదారుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించి, అనర్హుల నుంచి వివరణ తీసుకుంటారు. కేబినెట్ సబ్ కమిటీ కొత్త పెన్షన్లపై త్వరలో విధివిధానాలు ప్రకటించనుంది.కొత్త పెన్షన్లకు మంజూరుకు త్వరలో నూతన దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ క్రమంలోనే అనర్హులను తొలగించేందుకు సిద్ధమవుతుంది. అర్హత లేకపోయినా కొందరు పెన్షన్లు తీసుకుంటున్నారని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఏపీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. అనర్హుల ఏరివేతకు కసరత్తు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో స్థానిక నేతలు సిఫార్సులతో చాలా మంది అనర్హులకు పింఛన్లు మంజూరు చేశారనే విమర్శలు వినిపించాయి. నిజమైన అర్హతలు ఉన్న వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు వివిధ కారణాలతో పింఛన్లు ఇవ్వడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అర్హులు, అనర్హులను గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వైసీపీ ప్రభుత్వం హయాలో 8 లక్షల మందికి పెన్షన్లు తొలగించారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ రంగంలోకి దిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందించాలని నిర్ణయించింది. కొత్త పింఛన్లపై విధివిధానాల రూపకల్పనకు ఐదుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పెన్షన్లకు సంబంధించి ఒక యాప్ అందుబాటులో తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ దారులు సమాచారం అందుబాటులో ఉండనుంది.ప్రస్తుత లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులను గుర్తించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళల్లో అనర్హులను గుర్తించేందుకు కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నారు. అర్హులు, అనర్హుల జాబితాను రూపొందించిన తర్వాత కేబినెట్ సబ్ కమిటీ పరిశీలించి సీఎంకు అందజేయనుందిపింఛన్ల విషయంలో నెలలోపు సమగ్ర నివేదికను అందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఇటీవల ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా చాలా మందికి పింఛన్లు ఇవ్వలేదని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ పెన్షన్ కు దూరం కాకుండా మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. దీంతో ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పింఛన్ అందించే హామీ అమలుకు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం.రాష్ట్రంలో 50-60 ఏళ్ల మధ్య ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 15 లక్షల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి పింఛన్లు మంజూరుపై కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. పింఛన్ దారుల అర్హతను నిర్ధారించే అంశంపై త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# నేతలు లేక... కేడర్ డీలా..!



**విజయవాడ- సూర్య వాస్తవం:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై దృష్టి పెట్టకపోవడంపై పార్టీలో నేతల మధ్య చర్చ జరుగుతుంది. ఓటమి తర్వాత నేతలు ఓపెన్ అయిపోతున్నారు. జగన్ ఇలాగే వ్యవహారశైలి కొనసాగిస్తే పార్టీ ఎదగడం కష్టమేనని అంటున్నారు. ఎన్నికల వేళ తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుని ఇప్పటికైనా నేతలకు పట్టున్న నియోజకవర్గాల్లో వారిని ఇన్‌ఛార్జులుగా నియమిస్తే క్యాడర్ ను కాపాడు కుంటారని చెబుతున్నారు. కానీ జగన్ కు మాత్రం ఇగో అడ్డం వస్తున్నట్లుంది. అందుకే ఆయన నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల నియామకంపై ఎలాంటి నియామకాలు చేపట్టలేకపోతున్నారు. జిల్లా అధ్యక్షులను మాత్రమే నియమిస్తూ మళ్లీ నేతలపై పెత్తనానికి కొందరిని వదులుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి .ఎన్నికలకు ముందు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలను అనేక మందిని నియోజకవర్గాలను బదిలీ చేశారు. ఒకరి నియోజకవర్గాలకు వేరే వారిని అప్పగిస్తూ టిక్కెట్లను కేటాయించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో జగన్ వ్యూహం బెడిసి కొట్టింది. కేవలం పదకొండు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. వారిపై వ్యతిరేకత ఉందని మార్చారనుకున్నారు కానీ, తన ప్రభుత్వంపై ప్రజల్లో ఇంతటి వ్యతిరేకత ఉందని ఊహించ లేకపోయారు. అంచనా ఊహకు కూడా అందకపోవడంతోనే జగన్ అలాంటి నిర్ణయం తీసుకున్నారు. అంతా ఐప్యాక్ టీం చెప్పినట్లే చేశానంటూ చేతులు దులిపేసుకున్నారు. దీంతో అయిష?టంగానే ఆ నియోజకవర్గాలకు వెళ్లిన నేతలకు ఓటమి ఎదురు కావడంతో అక్కడ పార్టీని పట్టించుకోవడం మానేశారు. పాత వారు కూడా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ అనాథలుగా మారిపోయారు. నేతలు లేక క్యాడర్ కూడా చెల్లాచెదురు కాకముందే అక్కడ నియోజక వర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించాల్సిన అవసరం ఉందన్నది పార్టీ నేతల అభిప్రాయం. పాత వారికే తిరిగి అవకాశమిస్తే వారు తిరిగి ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేస్తారంటున్నారు. కానీ జగన్ మాత్రం పార్టీని పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో నేతలు లేకపోవడంతో క్యాడర్ ను కూటమి ఎమ్మెల్యేలు లాగేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ ఇలా చేతులు ముడుచుకుని కూర్చుంటే రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీస పోటీ ఇచ్చేందుకు కూడా అవకాశముండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటికీ వైసీపీని అభిమానించే క్యాడర్ అనేక మంది ఉన్నప్పటికీ వారికి అండగా నిలిచే నేత లేక డీలా పడిపోయింది. మరోవైపు అధికారంలో ఉన్నపార్టీ హామీలను అమలుపర్చకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరింది. దానిని క్యాష్ చేసుకునేందుకు లీడర్లు అవసరం. కానీ జగన్ ఇలా కాలయాపన చేస్తూ వెళితే పార్టీ చేతుల్లో నుంచి చేజారిపోతుందన్న ఆందోళన నేతల్లో కనిపిస్తుంది కాని జగన్ లో మాత్రం వీసమెత్తు కనిపించడం లేదని, తిరిగి తనవల్లనే పార్టీ పుంజుకుంటుందన్న ధోరణిలో ఉన్నారంటున్నారు నేతలు. మరి జగన్ తీసుకునే నిర్ణయంపైనే పార్టీ ఆధారపడి ఉంటుందన్నది పార్టీ బలంగా వినిపిస్తున్న టాక్.

## కొర్రపాడులో నియోజకవర్గ క్రీడా పోటీలు

**నార్పల-సూర్య వాస్తవం:** శింగనమల నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల స్థాయిలో ఎన్నికైన క్రీడాకారులకు బుక్కరాయసముద్రం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్రపాడు గ్రామంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్ -14, అండర్ -17 విభాగంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు వి ఎస్.భాస్కర్ నారాయణ , నియోజకవర్గ పాఠశాల క్రీడా సమాఖ్య సమన్వయకర్త ఎస్.నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈనెల 25వ తేదిన అథ్లెటిక్స్ , షటిల్ బ్యాడ్మింటన్ చెస్ క్రీడా పోటీలు, 26వ తేదీన కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో మంచి ప్రతిభ ప్రదర్శించి నియోజకవర్గ స్థాయికి ఎన్నికైన ఆరు మండలాల(శింగనమల, గార్ల దిన్నె,నార్పల, బుక్కరాయ సముద్రం,పుట్లూరు,యల్లనూరు)క్రీడా కారులు తప్పకుండా హాజరు కావాలని వారు తెలిపారు.

## 108 అంబులెన్స్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చెన్నూరు - సూర్య వాస్తవం:** కడప -కర్నూలు -జాతీయ రహదారి చిన్న మాచు పల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గొరిగే రామయ్య కుమారుడు గొరిగే రాము (45) సంవత్సరాలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని రామనపల్లి గ్రామానికి చెందిన గొరిగె రాము కడప పాత బస్టాండ్ లో పూల వ్యాపారం నిర్వహించేవాడని రోజు లాగా వ్యాపార నిమిత్తం కడపకి వెళ్లి తిరిగి తన స్వగ్రామ మైన రామనపల్లెకు రాత్రి 7 గంటలకు ఆటోలో చిన్న మాచు పల్లె వద్దకు వచ్చి అక్కడినుండి రామనపల్లెకు వెళ్లేందుకు రోడ్డు దాటుచుండగా 108 అంబులెన్స్ వాహనం ఢీకొనడంతో రాముకు తలకు తీవ్రయాయాలు అయ్యాయని తెలిపారు. అయితే గాయపడిన రామును చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు-సూర్య వాస్తవం:** జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మండలంలో తనకు అత్యధిక మెజార్టీని ఇచ్చి గెలిపించినందుకు మండలానికి కావాల్సిన మౌలిక వసతులతో పాటు గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చేస్తానని కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. మండలంలోని రామనపల్లె గ్రామంలో ఎన్నికల ముందు కృష్ణ చైతన్య రెడ్డి గెలిస్తే స్థానిక సీతలమ్మ గుడిలో ప్రజలందరికీ అన్నదానం చేస్తామని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మొక్కుబడిలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు తన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతీయ రహదారి చిన్నమాచుపల్లె నుండి రామనపల్లి గ్రామంలోకి దాదాపు 80 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. రామనపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రామనపల్లె గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,తాడిగొట్ల సుబ్బారెడ్డి(బుజ్జన్న), వేల్పుల సుబ్రహ్మణ్యం, అక్బర్,భవాని ఆచారి, రమణ ,చంద్రశేఖర్ రెడ్డి ,కత్తి లక్ష్మయ్య, సదాశివారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి ,తదితర నాయకులు ,ప్రజలు ,కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు .



## భక్తులలో భగవంతుని దర్శిస్తూ సేవలందించండి

**తిరుమల-సూర్య వాస్తవం:** టీటీడీ ఉద్యోగులందరూ భక్తులలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శిస్తూ వారికి అత్యంత అంకితభావంతో సేవలు అందించాలని టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. తిరుమల ఆస్థాన మండపంలో మంగళవారం జరిగిన బ్రహ్మోత్సవాల ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆలయ, వసతి విభాగాల ఉద్యోగులను ఉద్దేశించి అదనపు ఈవో మాట్లాడుతూ, ప్రపంచం నలుమూలల నుండి ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వస్తుంటారని తెలిపారు. విభిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతికి చెందిన వ్యక్తులతో సేవా భావంతో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. యాత్రికులకు అవసరాలపై మెరుగైన సమాచారం అందించడానికి, టిటిడి యొక్క వివిధ కార్యకలాపాల గురించి తెలియజేయడానికి టిటిడి సమస్త సమాచారం తెలుసుకోవాలని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తద్వారా యాత్రికుల దృష్టిలో సంస్థ ప్రతిష్టను మెరుగుపరచడంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. అనంతరం అక్టోబరు నెలలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం కావాలని ఉద్యోగులను కోరారు. తర్వాత ఉద్యోగుల నుంచి ఆయన అభిప్రాయాన్ని స్వీకరించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ భాస్కర్, శ్రీ హరీంద్రనాథ్, శ్రీమతి ఆశాజ్యోతి, చీఫ్ పీఆర్వో డాక్టర్ టీ రవి తదితరులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర సేవలు ఘనం

### ❖ అన్నదాత సుఖీభవ అంటున్న జనం ❖ అన్నార్థులకు అండగా కుప్పం అక్షయపాత్ర





**చిత్తూరు జిల్లా (సూర్య వాస్తవం ప్రతినిధి):** అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని పెద్దల ఉవాచ. అలాంటి అన్నదాన కార్యక్రమాన్ని కుప్పం నియోజకవర్గంలో అక్షయపాత్ర సంస్థ ఘనంగా నిర్వహిస్తోంది. 2019 జనవరి 2 న గుడిపల్లి మండలంలో 4500 మంది విద్యార్థులతో ప్రారంభించారు. అక్షయపాత్ర అన్నదాన సేవా కార్యక్రమం నేడు 26 వేల మంది విద్యార్థులకు పైగా కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, మండలాల్లో నిర్విఘ్నంగా కొనసాగుతోంది. కుప్పం నియోజకవర్గ పరిధిలోని పై 3 మండలాల పరిధిలో ఉన్న 325 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నిర్ణీత సమయానికి తీసుకుని వెళ్లి ఆహారాన్ని వేడివేడిగా వడ్డిస్తున్నారు. దీనికోసం వచ్చే పాత్ర సంస్థ 23 వాహనాలను ఉపయోగిస్తోంది. ముఖ్యంగా మీరు చేసే భోజనాలలో నాణ్యతకు, రుచి, శుభ్రతకు, తొలి ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు. కుప్పం మండల పరిధిలో 145 పాఠశాలలలో 14,000 మంది విద్యార్థులకు , శాంతిపురం మండల పరిధిలో 103 పాఠశాలలలో 6500 మందికి గుడిపల్లి మండల పరిధిలో 77 పాఠశాలలలో 6400 మందికి మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర ద్వారా ప్రభుత్వం అందజేస్తోంది. ప్రభుత్వం మెనూతోపాటు అక్షయపాత్ర సంస్థ ద్వారా విద్యార్థులకు అదనంగా అరటి పండ్లు, పెరుగు, ఉరగాయ, అందిస్తున్నారు. గుడిపల్లి మండలం లో ఉన్న అంతర్జాతీయ సంస్థ అగస్త్య ఫౌండేషన్ సందర్శనకు రోజూ విచ్చేసే 500 నుంచి 600 మంది విద్యార్థుల కోసం అక్షయ పాత్ర భోజనాలను పంపిస్తోంది. అంతేకాదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి చేపడుతున్న “అన్న క్యాంటీన్” హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ అన్న క్యాంటీన్ కు కూడా మూడు పూటల భోజనాన్ని అక్షయపాత్ర ద్వారా సమకూరుస్తున్నారు. వీటన్నిటికీ కేంద్రంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో ఉన్న అక్షయపాత్ర సంస్థ నుంచి అల్పాహారం ఉపహారం రాత్రి భోజనం సమకూరుస్తున్నారు. దీనికోసం అక్షయపాత్ర లో పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో భక్తి పూర్వకంగా శ్రమిస్తూ ఉంటారు. అర్ధరాత్రి ఒంటిగంట కు మూడు పూటలా భోజనానికి సరిపడా ముడి సరుకులను సిద్ధం చేసుకుని ఉదయం 3 గంటలకు ప్రార్ధనతో పూజ చేసి వంట కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. అన్న క్యాంటీన్ల కోసం తయారు చేసే మూడు పూటల ఆహారం కోసం ఉదయం 3 గంటలకు వండిన అల్పాహారాన్ని నాలుగు గంటలకల్లా ప్యాకింగ్ చేసి క్లోజ్ చేస్తారు.ఈ ఆహారం 7:00 కల్లా కుప్పం, పలమనేరు, పుంగనూరు,మదనపల్లి లలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కేంద్రాలకు చేరుకుంటుంది. మధ్యాహ్న భోజనం ఉదయం 8 గంటలకు ప్రారంభించి 9 గంటలకు క్లోజ్ చేస్తారు. 12 గంటలకల్లా పై పట్టణాలకు చేరేలా వాహనాలను సిద్ధం చేసుకుంటారు. అలాగే రాత్రి భోజనం కూడా మధ్యాహ్నం మూడు గంటలకు వంట చేసి నాలుగు గంటలకు ప్యాకింగ్ చేసి రాత్రి 7:00 కల్లా వేడివేడిగా అన్న క్యాంటీన్లో భోజనం చేసే అన్నార్తులకు అందిస్తోంది. ఈ ప్రక్రియ కోసం ప్రతిరోజు అక్షయపాత్ర ఆరు వాహనాలను వినియోగిస్తున్నామని కుప్పం అక్షయ పాత్ర సంస్థ మేనేజర్ విక్రమ్ తెలిపారు. కుప్పం పట్టణంలోని అన్న క్యాంటీన్లో మూడుపూటలా భోజనానికి 7500 మంది హాజరవుతున్నారు. పలమనేర్ లో 400 మందికి పుంగనూరులో 400 మందికి మదనపల్లిలో రెండు చోట్ల నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు 2000 మందికి అక్షయపాత్ర ఆహారాన్ని అందిస్తోంది. ఎంతో అంకితభావంతో కుప్పం నుంచి మదనపల్లికి సుమారు 127 కిలోమీటర్ల దూరం ఉన్నా అక్షయపాత్ర సంస్థ వారి ఆకలి తీర్చుతోందనడంలో అతిశయోక్తి లేదు.వంట ప్రక్రియ కోసం అక్షయపాత్ర సంస్థ అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునికమైన వంట సామాగ్రిని ఉపయోగిస్తుంది. అందుకు కావలసిన స్టీమర్లు, బాయిలర్లు, కోల్డ్ స్టోరేజ్ లను అక్షయపాత్ర ఏర్పాటు చేసుకుంది. ఇదిలా ఉంటే అక్షయపాత్ర భోజనానికి అత్యంత నాణ్యమైన ముడి సరుకులు వాడుతారు ముఖ్యంగా కూరగాయలు బియ్యం పప్పు దినుసులు అన్నీ నాణ్యతను పరిశీలించిన తర్వాతే వంట కోసం ఉపయోగిస్తారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి శాంతిపురం కుప్పం మండలాలలో మాత్రమే అక్షయపాత్ర సేవలు విద్యార్థులకు మధ్యాహ్న భోజన రూపంలో అందుతోంది. కానీ రామకుప్పం, వీకోట, బైరెడ్డిపల్లి, పలమనేరు, మండలాలలో కూడా అక్షయపాత్ర సేవలను విస్తృతం చేయాలని ఇటీవల రామకుప్పం, వీకోట మండలాల తెలుగుదేశం పార్టీ నేతలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు విన్నవించారు. అందుకు కలెక్టర్ తెలుగుదేశం పార్టీ నేతలతో సానుకూలంగా స్పందిస్తూ అక్షయపాత్ర వంటశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా రామకుప్పం మండల పరిధిలో అక్షయపాత్ర సేవలు లేకపోవడంతో ఆ మండల పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందడం లేదు దీంతో వారు స్థానిక సరిహద్దు మండలాలలో అక్షయపాత్ర సేవలు అందుతున్న చోటకు వెళ్లి భోజనం చేసి వెళ్తున్నారు. మిగిలిన చోట విద్యార్థులకు ఈ మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్ర నుంచి ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వానికి అనేక వినతులు వెళుతున్నాయి. కాగా గత ప్రభుత్వ హయాంలో అక్షయపాత్ర వంటస్థలం కోసం తల పరిశీలన చేసిన అది రూపుదాల్చలేదు. అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తే పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులకు ఈ పథకంపై దృష్టి సారించే బాధ తప్పుతుంది ఎందుకంటే మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం నేతృత్వంలో నిర్వహిస్తున్నా ఉపాధ్యాయులు పాటలు బోధించడం మాని విద్యార్థులకు వంట చేయించి భోజనం వడ్డించే పనిలో పడటంతో సిలబస్ బోధన బోధన వెనకబడుతోంది. అంతేకాదు విద్యార్థులకు పోషకాహారం అందించడం లో కూడా తేడా కనబడుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో రకమైన మెనూతో ప్రతి పాఠశాలలోనూ ఈ వ్యత్యాసం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అంతేకాదు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడంలో అటు పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యాయులు కూడా వెనుకబడుతున్నారు. అదే అక్షయపాత్ర ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఒకే చోట అత్యుత్తమైన ఆధునిక వంట సామాగ్రితో అంతర్జాతీయ స్థాయిలో వంటలను తయారు చేసుకొని పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందరికీ సమానంగా అందించవచ్చని విశ్లేషకులు అంటున్నారు. విద్యార్థులకు సరైన పోషకాలను అందించడంలో అక్షయపాత్ర సేవలు అద్భుతమని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం వడ్డించే మధ్యాహ్న భోజన పథకంలో రాష్ట్రమంతా ఒకే మెనూ ను పాటిస్తున్నారు. అదే అక్షయపాత్ర ద్వారా అందించే మెనూలో సోమవారం వేడి వేడి పొంగల్, పప్పు సాంబారు, ఊరగాయతో అన్నం, వడ్డిస్తారు. మంగళవారం పులిహోర తోపాటు అరటిపండు, దొండకాయ చట్నీ, వడ్డిస్తున్నారు. బుధవారం వెజిటేబుల్ రైస్, ఆలూ కుర్మా, పెరుగు, అందిస్తారు. గురువారం సాంబార్ అన్నం, దాల్ సాంబార్ వడ్డిస్తారు. శుక్రవారం అన్నం తో పాటు ఆకుకూర పప్పు కూరగాయతో కలిపి వడ్డిస్తారు. శనివారం ఆకుకూర అన్నం తో పాటు పప్పు చారు తీపి పొంగలి అందిస్తారు. అంతేకాదు ఈ మూడు మండలాలలో ఉన్న పాఠశాలలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాణ కోసం ఒక ప్రత్యేక స్థాయి పరిశీలకుడిని అక్షయపాత్ర నియమించింది. మధ్యాహ్న భోజన పథకంలో తీసుకోవాల్సిన మెలుకువలు గురించి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు దగ్గరి నుంచి వివరణలు తీసుకుంటూ రోజురోజుకూ నాణ్యతలో రాజీ పడకుండా మెరుగైన ఆహారాన్ని అందించేందుకు కృషి చేస్తోంది. అక్షయపాత్ర లో ఉన్న మెనూ జిల్లా వ్యాప్తంగా అందిస్తే విద్యార్థులు అందరికీ నాణ్యమైన పోషకాహారం అందుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో వారి సేవలను విస్తృతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ సూచన కోసం అక్షయ పాత్ర నిర్వాహకులు ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే బైరెడ్డిపల్లి, పలమనేరు, వీకోట, రామకుప్పం, మండలాల పరిధిలోని విద్యార్థులకు, అన్న క్యాంటీన్ కు భోజన సదుపాయాన్ని కల్పించే అవకాశం దొరుకుతుందని పలువురు భావిస్తున్నారు.

**అక్షయపాత్ర సేవలు తొలుత**

2000 వ సంవత్సరంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాద దాస చేతుల మీదుగా కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ ఫౌండేషన్కు దేశవ్యాప్తంగా 73 సెంటర్లు ఉన్నాయి ఆంధ్రప్రదేశ్లో సుమారు 10 సెంటర్లు ఉన్నాయి. కుప్పంలో ఉన్న అక్షయపాత్ర సంస్థ ద్వారా సుమారు 100 నుంచి 200 మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. వీరంతా ఎంతో భక్తి పూర్వకంగా ఈ అన్నదాన సేవా కార్యక్రమానికి అంకితభావంతో కృషి చేస్తున్నారు.





## శ్రీవారి భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయండి

### - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**తిరుమల-సూర్య వాస్తవం:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు చక్కటి ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. తిరుమలలో దేవాదాయ శాఖ మంత్రి బస చేసిన అతిథి గృహంలో ఆయన శ్రీవారి బ్రహ్మోత్సవాలపై టిటిడి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈవో శ్రీ జె. శ్యామల రావు బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్ల గురించి మంత్రివర్యులకు వివరించారు. ఇందులో భద్రత విషయంలో తిరుమలలో చేపట్టిన భద్రత ఏర్పాట్లు, ముఖ్యంగా గరుడ సేవకు ఆదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఉదయం 8 నుండి రాత్రి 11 గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్, వసతి, కళ్యాణ కట్ట, వైద్య, ఆరోగ్య, రవాణా, హిందూ ధర్మ ప్రచార పరిషత్ తదితర విభాగాలు చేపట్టిన కార్యక్రమాలను మంత్రివర్యులకు వివరించారు. అదేవిధంగా గరుడ సేవనాడు చేపట్టబోయే ఏర్పాట్లను కూడా వివరించారు. అనంతరం మంత్రి వర్యులకు ఈవో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. సమావేశ అనంతరం మంత్రి శ్రీవారిని దర్శించుకున్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )